

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 134 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 11, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# పాస్టర్ హత్య కేసు ఆధారాలు ఎక్కడ ?



ఏంది సస్పెన్స్

ఇంతకాల"మీ"కాలయాపన

దినదినం గడుస్తున్న కొద్ది గుండెలు బాదుకుంటున్న క్రైస్తవ సమాజం

30 నిమిషాల పోస్టుమార్టం సీసీ కెమెరాలు ఎన్ని రోజులు పరిశీలిస్తారు

ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రజలకు నమ్మకం లేదు

ఆంధ్రాలోనే హత్య చేశారు ఆధారాలని అంతం చేస్తున్నారు

ఐజి అశోక్ కుమార్ సార్ మీరే క్రైస్తవ సమాజానికి పెద్దదిక్కు

లెక్కలేనన్నీ ఆధారాలు వెలుగులోనికి వస్తున్న అసాంఘిక శక్తులు ఆగడాలు తగ్గడం లేదు

సభ్య సమాజమా సోషల్ మీడియాలోని ఆగడాలను జాగ్రత్తగా పసిగట్టండి

పోస్టుమార్టం సీసీ కెమెరాలు విడుదల చేయండి

డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

క్రైస్తవ సమాజ సహనానికి యావత్ ప్రపంచమే నివ్వెర పోతుందని డాక్టర్ బరిగెల శివ గర్వంగా చెప్పారు. నిజం గడప దాటిలోపే అబద్ధం ఆకాశం చుట్టస్తుందన్నది ఎంత నిజమో పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసులో అలాంటి సన్నివేశాలే జరిగాయన్నారు. క్రైస్తవ సమాజం కొనసాగిస్తున్న శాంతియుత నిరసనలతో ఇతర మతస్తుల మనసుల్ని కూడా చూరగొంటుందన్నారు. హత్య జరిగిన నాటినుండి నేటి వరకు క్రైస్తవులు ప్రదర్శిస్తున్న ఐకమత్యాన్ని,శాంతియుత నిరసనలను న్యాయం కోసం పోరాడుతున్న తీరు పట్ల ప్రతి ఒక్కరూ గర్వపడేలా ఉందన్నారు. నిజాయితీ కోసం నిలబడాలంటే ఏ వ్యక్తికైనా కావాల్సినంత గుండె ధైర్యం కావాలన్నారు. నిజాయితీని ప్రశ్నిస్తేనే నిలువునా అనిచివేస్తాం అనే కుట్రపూరితమైన దినాల్లో జీవిస్తున్న మనందరం ఏది నిజామో అబద్ధమో పసిగట్టడానికి ఇంతలా ఆరాట పడాల్సి వస్తుందన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాను పగబట్టి హత్య చేయడం ఓకే త్తైతే దానిని కప్పిపుచ్చుకోవడానికి ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నాల్సి వస్తుందన్నారు. ప్రారంభం నుండి కేసు విచారణలో నిజాయితీని, నిష్పక్షపాతాన్ని ప్రదర్శిస్తున్న పోలీస్ ఉన్నతాధికారి ఐజి అశోక్ కుమార్ సార్ క్రైస్తవ సమాజానికి మీరే

- మిగతా 2లో..



## చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు

సీఎం రేవంత్ రెడ్డి

4

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించి కేంద్ర కమిటీ

### ప్రభుత్వ అధికారలతో సాధికారిక కమిటీ భేటీ

### నివేదిక సమర్పించిన ప్రభుత్వం

హైదరాబాద్,ఏప్రిల్10(జై భీమ్ న్యూస్):

నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ-చైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

## చెట్లను నరికివేస్తే చర్యలేవీ

జింకలు చనిపోయినా పట్టించుకోరా

కంచెగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం

మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి



## తెలంగాణ రాష్ట్రానికి భారీ హెచ్చరిక

తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది. - హైద్రాబాద్ జై భీమ్ న్యూస్




4

## హైదరాబాద్ టు అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా అమరావతి, హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వెంటనే డీపీఆర్ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వ హించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిటస్ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్ లకు కేంద్రహోంశాఖ పంపించింది. తాజాగా అమరావతి, హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపిం ది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.



# పాస్టర్ హత్య "కేసు" ఆధారాలు ఎక్కడ ?

మొదటి పేజీ తరువాయి

పెద్దదిక్కు అంటూ కొనియాడుతూ హత్య కేసు విచారణలో ఆధారాల ఆచూకీ తెలుసుకోవడానికి యావత్ క్రైస్తవ సమాజమే కాకుండా తెలుగు రాష్ట్రాల ప్రజలు భారత దేశ ప్రజలు ప్రపంచ క్రైస్తవులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారన్నారు. కేసు విచారణ విషయంలో ఒక్కసారిగా వేగం పెంచిన జిల్లా పోలీసు అధికారి ఎస్పీ జరిగిన ప్రతి విషయాన్ని లోతైన కోణంలో విచారిస్తూ ఒక్కొక్క ఆధారాలను బయటికి లాగుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రజల రక్షణకు మేలు చేయాల్సింది పోయి హంతకులను కాపాడుతుండడం తెలుగు సమాజం అస్సలు జీర్ణించుకోలేకపోతుందన్నారు. క్రైస్తవులలో పాస్టర్ హత్య కేసు విషయాన్ని తీవ్రంగా పరిగణించిన పెద్ద మనుషులంతా ఒక్కొక్కరుగా జారుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఒత్తిడో వ్యక్తిగత సమస్యలో తెలియదు గాని మొదట కనబరిచిన పోరాట ఉత్సాహం నేడు కనిపించడం లేదన్నారు. జై భీమ్ సంస్థ మాత్రం పాస్టర్ హత్య పట్ల మొక్కవోని విశ్వాసంతో పోరాటం చేస్తున్నది ముమ్మాటికి వాస్తవం అన్నారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులంగా అన్యాయాన్ని ఎదిరించి న్యాయాన్ని గెలిపించుకోవడం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడగల సమర్థవంతమైన నాయకత్వంతో పట్టుదల గల వీరులను తయారు చేసుకొని జై భీమ్ సంస్థ రూపంలో ముందుకు సాగుతున్నామన్నారు. ఒక్క అగ్గిపుల్ల అడవి మొత్తం కాల్చేస్తుందన్నది ఎంత నిజమో ఒక్క నిజాయితీ కలిగిన వ్యక్తి పోరాటం సత్యాన్ని, న్యాయాన్ని ,ధర్మాన్ని గెలిపించడానికి అంతలా ప్రభావం చూపగలడని విశ్వసిస్తున్నానన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం బలమైనదైనప్పుడు, న్యాయమైనాదైనప్పుడు పోరాటం చేసే మార్గాలను, ప్రణాళిక బద్ధంగా ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. ఒకరి బలాన్ని చూసుకుని గాని లేదంటే ప్రభుత్వ అండ చూసుకొనో గాని రెచ్చిపోయినట్లయితే వాస్తవం వెలుగులోనికి వచ్చినాడు సమాజంలో గుర్తింపు ఉండదన్నారు. పాస్టర్ హత్యపై గట్టిగా మాట్లాడినోళ్లపై ఒత్తిడి తెస్తుంది ఎవరన్నారు. కె. పాల్ లాంటి ప్రపంచం మేధావి ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసు వేయడం న్యాయ రక్షణకు ప్రధానమెట్టుగా భావించాల్సి ఉందన్నారు. విదేశాల్లో సోషల్ మీడియా ఆధారంగా హత్య కేసుకు సంబంధించిన సత్యమైన ఆధారాలను ప్రస్తావిస్తూ క్రైస్తవ సమాజాన్ని చైతన్య పరుస్తున్న సోదరులను గౌరవించుకోవాలన్నారు. బ్రోకర్ గాళ్ళ అసత్య ప్రచారాలను సభ్య సమాజం నమ్మద్దని కోరినారు. యావత్ ప్రజానీకం మనసులో పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పట్ల ఏదైతే నిజమని బలంగా విశ్వసిస్తున్నారో దానిని బలపరుస్తూ నిరూపించడం కోసం జై భీమ్ సంస్థ రాత్రింబగళ్లు కష్టపడి పనిచేస్తుందన్నారు. ఒత్తిళ్ళను ఎదుర్కొని నిజాయితీ కోసం నిలబడడం,న్యాయం కోసం పోరాటం చేయడం జై భీమ్ సంస్థకు కొత్తేమీ కాదన్నారు. నిజానికి క్రైస్తవులు సమాజం అణిమేనిగి ఉంటున్నారు కాబట్టే సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వ వ్యవస్థలు జటిలం చేస్తూ క్రైస్తవులు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వాళ్ళవిశ్వాసంపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. పాస్టర్ను చంపిన హంతకుల ఆచూకీ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. కిల్లర్స్ ఆనవాళ్లను పసిగట్టారా పక్కన పెట్టారా ఎటు తేల్చలేకపోతున్నారంటూ అధికారులను అడిగారు. మీడియా సమావేశాల్లో మతకల్లోలాలను రెచ్చగొట్టే విధంగా డిబేట్స్ నిర్వహించొద్దని సూచించారు. కేసు విచారణలో వేగం పెంచిన పోలీస్ అధికారి ఎస్పీ సంఘటన వాస్తవాలను ఒక్కొక్కటిగా వెలుగులోనికి తెస్తున్నారన్నారు. కేసు విచారణలో కీలకపాత్రదారులను ఎందుకు దాస్తున్నారంటూ సూటిగా అడిగారు. అధికారులంతా ఇంత నిజాయితీగా ఒక్కసారిగా కేసు విచారణపై పట్టు బిగించినప్పుడు కేసు విచారణ ఆధారాలను అదే తరహాలో వెలుగులోనికి తీసుకురావాలన్నారు. కేసు విచారణ ఆలస్యం అవుతున్న కొద్దీ క్రైస్తవ సమాజంలో అభద్రతాభావం పెరుగుతూ క్రైస్తవులపై ప్రత్యక్షపు దాడులు జరుగుతున్నాయన్నారు. పాస్టర్ హత్య విషయం తెలే వరకు జై భీమ్ సంస్థ ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. నిజాయితీ కోసం పోరాడుతూనే ఉంటాం అంటూ జై భీమ్ సంస్థతో కలిసి పోరాడడానికి క్రైస్తవ సమాజమే కాకుండా నిజాయితీని పసిగట్టిన మేధావులు, సమాజ పెద్దలు,పండితులు, యువకులు, ప్రతి ఒక్కరు ముందుకు రావాలని న్యాయం కోసం నిలబడాలని ప్రత్యేకించి కోరారు. నేనొక్కడినే బాగుండాలి సమాజం ఏమైపోయినా పర్వాలేదు అనుకోవడం అనేది ముమ్మాటికి మూర?త్వమేనని నేనేమై పోయినా పర్వాలేదు సమాజం మాత్రం బాగుండాలి అని కోరుకునే వాడే నిజమైన మనిషి అని అలాంటి మనుషులలో పాస్టర్ ప్రవీణ్ పగడాల ముందు వరుసలో ఉంటాడని కొనియాడారు అంత మంచి వ్యక్తిని అన్యాయంగా హతమార్చిన హంతకులను కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖను కోరినారు.

## పాలస్తీనియన్లకు ఆశ్రయమిస్తాం

జకార్తా : గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న సుదీర్ఘ దాడుల కారణంగా నిర్వాసితులైన పాలస్తీనియన్లకు తాత్కాలికంగా ఆశ్రయం కల్పించడానికి సిద్ధంగా వున్నట్లు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబౌ సుబియాంటో బుధవారం చెప్పారు. గాయపడిన వారికి సాదరంగా ఆశ్రయం కల్పించడానికి తాము సిద్ధమని చెప్పారు. మధ్య ప్రాచ్య దేశాల్లో పర్యటనకు బయలుదేరుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వారిని ఇక్కడకు తీసుకురావడానికి విమానాలు పంపేందుకు కూడా రడీగా వున్నామన్నారు. మొదటి దశలో వెయ్యి మందిని తీసుకురావచ్చని అంచనా వేసినట్లు చెప్పారు. గాయడిన వారికి, అనాథలైన చిన్నారులకు ముందుగా ప్రాధాన్యతనివ్వనున్నట్లు తెలిపారు. వారిని అక్కడ నుండి ఎలా తరలించాలనే విషయమై పాలస్తీనా అధికారులతో, అలాగే ఆ ప్రాంతంలోని ఇతర పక్షాలతో మాట్లాడాల్సిందిగా తమ విదేశాంగ మంత్రిని ఆదేశించానని చెప్పారు. వారు పూర్తిగా కోలుకునేవరకు ఇండోనేషియాలోనే వుంటారన్నారు. వారిని సురక్షితంగా తిరిగి పంపిస్తామన్నారు. గత నెల్లో ఇజ్రాయిల్ మిలటరీ దాడులను పునరుద్ధరించిన తర్వాత దాదాపు 4లక్షలమంది గాజావాసులు నిర్వాసితులయ్యారని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. కాగా ప్రపంచంలోనే అత్యధికంగా ముస్లిం జనాభా కలిగిన ఇండోనేషియా ఇజ్రాయిల్, పాలస్తీనా ఘర్షణలకు రెండు దేశాల ఏర్పాటే పరిష్కారమని స్పష్టం చేస్తోంది.

## విషాదం.. పిడుగుపాటుకు 13మంది మృతి

పిడుగుపాటుకు 13మంది మృతి చెందిన విషాద సంఘటన బిహార్ లో చోటుచేసుకుంది. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో పిడుగుపాటుకు పదమూడు మంది మరణించారని బుధవారం అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈక్రమంలో పిడుగులు పడటంతో వేర్వేరు జిల్లాలో 13మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకారం.. బెగుసరాయ్‌లో ఐదుగురు, దర్భంగాలో నలుగురు, మధుబనిలో ముగ్గురు, సమస్తిపూర్‌లో ఒకరు మరణించారు. 13 మంది మృతికి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుల బంధువులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. ఫిబ్రవరిలో రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో సమర్పించిన బీహార్ ఆర్థిక సర్వే (2024-25) నివేదిక ప్రకారం, 2023 సంవత్సరంలో పిడుగులు, ఉరుములతో కూడిన వర్షాల కారణంగా రాష్ట్రంలో 275 మరణాలు నమోదయ్యాయి.

# నౌకా దళానికి రఫేల్

న్యూఢిల్లీ: విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మోహరించేందుకు సుమారు రూ.64 వేలకోట్ల వ్యయంతో ఫ్రాన్స్ నుం చి 26 నౌకాదళ వేరియంట్ల రఫేల్ ఫైటర్ జెట్‌ల కొనుగోలు ప్రతిపాదనకు ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో భద్రతపై కేబినెట్ కమిటీ(సిసిఎస్) ఆమోదముద్ర వేసినట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. భార త్, ఫ్రాన్స్ మధ్య అంతర్ ప్రభుత్వ యం త్రాంగం కింద కాంట్రాక్ట్‌పై సంతకాల అనంతరం సుమారు ఐదు సంవత్సరాల్లో జెట్ల సరఫరా మొదలవుతుంది. వరుస సంప్రదింపులు, ప్లాట్‌ఫారమ్ మదింపు పరీక్షల దరిమిలా 2023 జూలైలో రక్ష ణ మంత్రత్వశాఖ భారీ స్థాయిలో రఫాలె జెట్ల కొనుగోలుకు ప్రాథమికంగా ఆమో దం తెలిపింది. ఆ ఒప్పందం కింద, భారతీయ నౌకాదళం రఫేల్(మెరైన్) జెట్ల ఉత్పత్తి సంస్థ దసాల్స్ ఏవియేషన్ నుంచి ఆయుధ వ్యవస్థలు, విడిభాగాలు సహా అనుబంధ పరికరాలను కూడా పొందుతుంది. భారతీయ వైమానిక దళం (ఐఎఫ్)గగనయానస్థితిలో 36 రఫాలె యు ద్ధ విమానాలను కొనుగోలు చేసింది. కనీ సం మరి రెండు రఫేల్ జెట్ల స్క్వాడ్రన్‌లు కొనుగోలు చేయాలని కూడా ఐఎఫ్ యోచిస్తోంది. భారత్, ఫ్రాన్స్ మధ్య రక్ష ణ, వ్యూహాత్మక సంబంధాలు కొన్ని సం వత్సరాలుగా వృద్ధి చెందుతున్నాయి. భా రత నౌకాదళం బలాన్ని మరింతపెంచేందుకు మూడు స్కార్పీన్ జలాంతర్గాముల కొనుగోలుకు కూడా రక్షణ మం త్రిత్వశాఖసుమారు రెండేళ్ల క్రితం ఒకప్రతిపాదనను ఆమోదించింది. సిసిఎస్ ఆ ప్రాజెక్టుకు ఇంకా ఆమోద ముద్ర వేయలసి ఉంది. తిరుపతి,పాకాలకాట్పాడి మధ్య డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమో దం తెలిపింది. దీని కోసం రూ.1332 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.



## వ్యభిచార గృహాలతో సంబంధం భారత సంతతి సిఇవో అరెస్ట్

**వాషింగ్టన్,ఏప్రిల్10(జై భీమ్ న్యూస్):**

అమెరికాలో వ్యభిచార గృహాలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో భారత సంతతి సీఈఓ అనురాగ్ బాజ్‌పాయ్ అరెస్టయ్యారు. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్‌పాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ వ్యభిచార గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన వారిజాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించడంతో పాటు- న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది. బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ- ఆఫ్ మిస్సోరి-కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు.

## కాకాణి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు


### లుకౌట్ నోటీసులు జారీచేసిన పోలీసులు

**నెల్లూరు,ఏప్రిల్10(జై భీమ్ న్యూస్):**

వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. అన్ని ఎయిర్‌పోర్టులు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఇప్పటికే కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మరోవైపు పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో 6 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఇప్పటికే క్వార్ట్జ్ అక్రమ తరలింపు, అట్రాసిటీ-, పోలీసులను దూషించిన కేసులను నమోదు చేశారు. తన అనుచరులతో కలిసి విదేశాలకు కలిసి రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్ ఎగుమతి చేసినట్లు- ఆరోపణలున్నాయి. ఈక్రమంలో విదేశాల నుంచి పెద్దమొత్తాల్లో నగదు బదిలీపై పూర్తిస్థాయిలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పేలుడు పదార్థాలు సరఫరా చేసిన కంపెనీలు, కొన్న వ్యక్తులు, వినియోగంపైనా దర్యాప్తు చేస్తున్నారు.

# సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి

దేశంలో గుత్తాధిపత్యం కారణంగా సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్తోందని, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. గుజరాత్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ వద్ద నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. " ఎన్నికల సంస్థలతో సహా అన్నింటిలోనూ కేంద్రం జోక్యం చేసుకుంటోంది. అన్నిచోట్లా తన ఆధిపత్యాన్ని నెలకొల్పుతోంది. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ కారణంగా ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ప్రపంచం లోని అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలను వదిలి బ్యాలెట్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడా ఈవీఎంలు అందుబాటులో లేవు. 140 కోట్ల మంది ప్రజలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నారు. త్వరలోనే ఈ దేశ యువత మేల్కొని బ్యాలెట్‌లకు మద్దతుగా ఈవీఎంలకు వ్యతిరేకంగా తమ గొంతు వినిపిస్తారు" అని ఖర్గే పేర్కొన్నారు. భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఖర్గే దీన్ని ప్రస్తావిస్తూ సుంకాలపై పార్లమెంట్‌లో చర్చించాలని తాము పట్టుబట్టినా వారు పట్టించుకోలేదన్నారు. నిరుద్యోగం కారణంగా విదేశాలకు వెళ్తున్న యువతను బంధించి వెనక్కి పంపించడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోడీ మౌనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. ఈ క్రమం లోనే ఆయన మోడీపై తీవ్ర విమర్శలు చేశారు.




## వెనక్కి తగ్గిన ట్రంప్ 90 రోజుల పాటు సుంకాల నిలిపివేత



సుంకాల యుద్ధం అమెరికన్ మార్కెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నారు. చైనా కాకుండా ఇతర దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేశారు. ఈ కాలంలో భారతదేశంతో సహా దేశాలకు సుంకాలు 10 శాతంగా ఉంటాయి. చైనా ఉత్పత్తులపై ప్రకటించిన 104 శాతం సుంకాన్ని 125 శాతానికి పెంచారు. 104 శాతం సుంకానికి ప్రతీకారంగా చైనా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 84 శాతానికి పెంచిన తర్వాత ట్రంప్ ఈ చర్య తీసుకున్నారు. అమెరికా ఉత్పత్తులపై సుంకాలు విధించాలని నిర్ణయించినట్లు యూరోపియన్ యూనియన్ ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన చైనాపై సుంకాల పెంపు అమెరికన్ ఎగుమతి కంపెనీల పునాదిని కదిలిస్తుందని ఒక అంచనా. మార్కెట్లో భారీ క్షీణత మధ్య ట్రంప్ వైఖరి మారింది. అమెరికా ఆర్థిక, వాణిజ్య ఆంక్షలను కొనసాగించాలని భావిస్తే గట్టిగా ప్రతీకారం తీర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది.

## నైట్‌క్లబ్‌లో కూలిన పైకప్పు.. డొమినిక్ రిపబ్లిక్‌లో 98 మంది మృతి




శాంటో డొమింగో : డొమినిక్ రిపబ్లిక్‌లో ఘోర ప్రమాదం జరిగింది. నైట్‌క్లబ్ పైకప్పు కూలిపోవడంతో 98 మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో160 మందికి తీవ్రగాయాలయ్యాయని అన్నారు. 400 మంది అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి. ఈ ఘటన రాజధాని శాంటో డొమింగ్‌లోని జెట్ సెట్ నైట్‌క్లబ్‌లో జరిగింది. అయితే ప్రమాద సమయంలో నైట్‌క్లబ్‌లో ఎంతమంది ఉన్నారనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. మృతుల్లో ప్రావిన్షియల్ గవర్నర్, మేజర్ లీగ్ మాజీ బేస్‌బాలర్ పిచర్ ఆక్టావియా డోటెల్‌లు ఉన్నట్లు దేశ అత్యవసర ఆపరేషన్స్ సెంటర్ డైరెక్టర్ జువాన్ మాన్యుయేల్ మెండెజ్ తెలిపారు. పిచర్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించారని అన్నారు. ప్రముఖ మెరెంగ్యూ గాయకుడు రూబీ పెరెజ్ నిర్వహిస్తున్న కన్సర్ట్‌లో రాజకీయ నేతలు, అథ్లెట్లు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రదర్శన జరుగుతున్న సమయంలో మంగళవారం రాత్రి ఒక్కసారిగా పైకప్పు కూలిపోయింది. ఈ సమయంలో క్లబ్‌లో 1000 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది. అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి.

# సంపాదకీయం

## తల్లిదండ్రుల మధ్య నలిగిపోతున్న బాల్యం

పిల్లలతో తల్లిదండ్రుల జీవనమే ఓ కుటుంబం. బిడ్డ జన్మించగానే తండ్రి వచ్చి ఆ శిశువును చేతుల్లోకి తీసుకొని, ప్రేమగా గుండెల్లో పొదుపుకోవడం.. ముద్దూ మరి పెం తీర్చుకోవడం సర్వసాధారణం. ఈ నులివెచ్చటి స్పర్శతో పితృభావనలు ఉప్పొంగుతాయి. ఆప్యాయత, అనురాగపరంగానే కాదు, శాస్త్రీయంగానూ దీనివల్ల అటు తండ్రికి, ఇటు బిడ్డకు ప్రయోజనం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మాటలకందని అలౌకిక స్పర్శభాషతో తల్లిదండ్రులు పిల్లల మధ్య బంధాలు బలపడుతాయి. పిల్లల భావోద్వేగాన్ని కట్టిపడేయడంలో తండ్రి, ప్రేమతో లాలించడంలో తల్లి వెరసి పిల్లల ఉన్నతమైన భవిష్యత్తుకు దారులు పరుచుకుంటాయి. బాధ్యతగా పెంచడంలోనూ, నడవడిక నేర్పడంలోనూ నాన్న పాత్ర ఎనలేనిది. తాను ఎంత కష్టపడినా ఫర్వాలేదు కానీ, తన పిల్లలు సంతోషంగా పెరగాలని ప్రతి తండ్రి కోరుకుంటాడు. భారతీయ సమాజంలో తల్లికి ఏ స్థానం ఉందో, తండ్రికి అంతే ప్రాధాన్యం ఉంది. పిల్లలను కనడమే కాదు, వారి తలరాతనూ తీర్చిదిద్దే శక్తి తల్లిదండ్రులకు ఉంది. పసిబిడ్డలకు ఉగ్గుపాలు పట్టించడం దగ్గర్నుంచీ వారికి నడక, నడత, మాటలు, ఆటపాటలు నేర్పించే తొలి గురువులు అమ్మానాన్నలు. బడికి వెళ్లే వయసులో ఎవరైనా తిట్టినా, కొట్టినా బుంగమూతి పెట్టుకుని ఇంటికి వచ్చాక చెప్పుకొనేది తల్లిదండ్రులకే. అలాంటి తల్లిదండ్రుల మధ్య పొరపచ్చలు ఏర్పడటంతో పిల్లల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఒకరికొకరు గౌరవం, బాధ్యతను కలిగి వుండటం కుటుంబం నేర్పిస్తుంది. కుటుంబం ద్వారా ఏర్పడిన పునాది పిల్లల భవిష్యత్తులో విజయాలపై ప్రభావితం చేస్తుంది. తల్లిదండ్రులుగా పిల్లలకు జీవితంలో ఉత్తమమైన జీవనాన్ని అందించాలని తపన పడుతుంటారు. 1980లలో ఐక్యరాజ్యసమితి కుటుంబానికి సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టడం ప్రారంభించింది. కుటుంబ సమస్యలు, అవసరాలు తీర్చడానికి సమర్థ వంతమైన మార్గాల గురించి 29 మే 1985 నాటి 1985/29 తీర్మానంలో, కౌన్సిల్ తన నలభై మొదటి సెషన్ తాత్కాలిక ఎజెండాలో 'అభివృద్ధి ప్రక్రియలో కుటుంబాలు' అనే అంశాన్ని చేర్చడానికి జనరల్ అసెంబ్లీని ఆహ్వానించింది. ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రజాభిప్రాయం పట్ల నిర్దేశింపబడిన సమస్యలపై ప్రపంచ అవగాహనను అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించాలని సెక్రటరీ జనరల్‌ను అభ్యర్థించడంతో అంతర్జాతీయ స్థాయిలో కుటుంబ వ్యవస్థకు గుర్తింపు లభించింది. దీంతో ప్రతి ఏటా మే 15న 'అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన జీవన ప్రమాణాలు, సామాజిక పురోగతిని ఆశిస్తున్నప్పటికీ తల్లిదండ్రుల మధ్య ఏర్పడుతున్న భేదాభిప్రాయాలు కుటుంబ విచ్ఛిన్నతికి కారణమవుతున్నాయి. దీంతో బాల్యం చిగురుటాకులా వణికిపోతోంది. అమ్మానాన్నలు రోజూ దెబ్బలాడుకుంటూనే ఉంటారు. నాన్నకున్న దురలవాట్లు అందుకు కారణం. దీంతో పిల్లలు చదువు మీద దృష్టి నిలపలేకపోతున్నారు. ఒక్కోసారి ఆత్మహత్యా ప్రయత్నాలకు వెనుకాడటం లేదు. తల్లిదండ్రులు పోట్లాడుకునే సమయంలో తమ కదలికలను కన్నబిడ్డలు సునిశితంగా గమనిస్తున్నారని మరచిపోతున్నారు. కుటుంబంలో మనస్పర్ధలు సాధారణమైనప్పటికీ, బడికి వెళ్లొచ్చిన పిల్లలకు చికాకు తెప్పించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అక్కడ ఎవరు గెలిచినా ఇద్దరి మధ్య చిన్నారులు నలిగిపోతున్నారు. సంసార జీవితంలో సర్దుకుపోలేక కొంతమంది దంపతులు విడిపోయేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ తరహా కేసులు ఏటా 20 శాతం మేరకు జరుగుతున్నాయి. ఆర్థిక స్వేచ్ఛతో తాము ఒంటరిగా జీవించగలమనే ధైర్యంతో విడాకులు పొందేందుకు సంసిద్ధులవుతున్నారు. వారి దాంపత్యానికి గుర్తుగా భూమ్మీదకు వచ్చిన కన్నబిడ్డలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారనే సున్నితమైన అంశాన్ని మరచిపోతున్నారు. తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరి పెంపకంలో ఉండే పిల్లలైనా అభద్రతా భావంతో పెరుగుతున్నారు. ప్రేమ, ఆప్యాయతలకు దూరమైన వారు ఇతర ఆకర్షణలు, ప్రలోభాలకు గురవుతున్నారు. తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోలేని చాలామంది పిల్లలు వీధులు, పాఠశాల గదుల్లో గొడవలు, రహదారులపై కొట్లాటలు, విందు, వినోదాల పేరిట తప్పటడుగులు, మాదకద్రవ్యాల వినియోగం నుంచి వీధి పోరాటాల వరకూ నిత్యం ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు. 'అమ్మా%ౌ% నువ్వెక్కడున్నా త్వరగా రా. నువ్వు వెళ్లినప్పటి నుంచి నాన్న ఇటువైపు రాలేదు. మమ్మల్ని పట్టించుకోవడం లేదు' అంటూ చిన్నారుల ఆర్తనాదాలు తరచుగా ఎక్కడినుండో వినిపిస్తూనే ఉన్నాయి. తల్లి ఇల్లు వదిలివెళ్లిన రోజు నుంచి తండ్రి ఇంటికి రాకపోవడంతో బిక్కుబిక్కుమంటున్న పిల్లలు సభ్యసమాజంలో ఎంతోమంది కనిపిస్తున్నారు. 'అన్నం అడిగితే అమ్మ కొడుతోంది. వేళకు అన్నం పెట్టదు. ఒక్కోసారి నేను తింటుంటే పళ్లెం లాక్కొని విసిరేస్తుంది' అంటూ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్న పిల్లలు కూడా ఉంటున్నారు. పిల్లలపై మమకారం చూపించకపోవడానికి నాన్న చెడు అలవాట్లు తల్లి మనస్సు మారడానికి కారణమవుతోంది. మద్యానికి బానిసైన తండ్రులు కన్న కూతుర్ని అమ్మేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అనారోగ్యం, దుర్భర దారిద్ర్యంతో తల్లి మరణించడంతో అమ్మలేని పిల్లల జీవితాలు తెగిన గాలిపటాలవుతున్నాయి. ఇక పెంపుడు తల్లిదండ్రులు పెడుతున్న హింసలు చెప్పనలవికానివి. ఏకంగా కన్నతండ్రి లైంగిక వేధింపులకు గురిచేశాడని ప్రముఖ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ తన బాల్యాన్ని గుర్తు చేసుకోగా, తండ్రి లైంగిక వేధింపులు భరించలేక, మంచం కింద దాక్కొన్న సందర్భాలున్నాయని ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మాలివాల్ కూడా తన చేదు అనుభవాన్ని వివరించడం వెనుక ఉత్తమ మహిళలుగా ఎదిగిన వారు ఎంతటి మానసిక క్షోభకు గురయ్యారో అర్థమవుతోంది. ఆలోచించే శక్తి, తెలివితేటలు ఉన్న మనుషులు తమ కడుపున పుట్టిన బిడ్డల్ని చంపి ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగాయి. కన్నవారి చేతుల్లో హత్యకు గురవుతున్న వారిలో ఐదేళ్లలోపు పిల్లలు ఎక్కువగా ఉంటున్నారని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసెన్ అధ్యయనంలో తేలింది. ఆసియా, మధ్య ప్రాచ్యదేశాలలో ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. తల్లిదండ్రులు పిల్లలను తమ ఆస్తిగా భావిస్తుండడం వల్ల, వారిపై సర్వహక్కులు తమకే ఉన్నాయన్న మానసిక స్థితి తమ పిల్లలను చంపడానికి కారణమవుతోందని తరుణీ స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. కన్నవారి ఆప్యాయత మధ్య పెరిగే బాల్యం ఆత్మవిశ్వాసంతో ఎదుగుతుందని తల్లిదండ్రులు తెలుసుకొని పిల్లలు ఒంటరితనానికి గురికాకుండా చూడాలి. తల్లిదండ్రుల గొడవల్లోంచి అధిగమించి బయటపడటం గురించి ఆలోచించే మానసిక స్థయిర్యాన్ని అందివ్వాలి. మానసికంగా, ఆర్థికంగా స్థిరపడటానికి ప్రయత్నించేలా తీర్చిదిద్ది, సమాజంలో నిలబడగలిగేందుకు గట్టి పునాదిని వేయాలి.



# ఉరిశిక్షలు అమానవీయమా?

ఒకవంక ఉరిశిక్షలు లేని వైపుగా ప్రపంచం ప్రయాణిస్తుండగా, రోజురోజుకు అత్యధికంగా దేశాలు చట్టపరంగా ఉరిశిక్షలను రద్దు చేయడమో, చట్టంలో ఉన్నప్పటికీ అమలు చేయకుండా ఉండటమో లేదా పరిమితంగా అమలు చేయడమో చేస్తుండగా, గత పదేళ్లలో అకస్మాత్తుగా రికార్డు స్థాయిలో ఉరిశిక్షల అమలు ఆందోళన కలిగిస్తున్నది. అయితే, అమలు చేస్తున్న దేశాల సంఖ్య తగ్గుతూ ఉండడంతో మరణశిక్షలు లేని ప్రపంచం త్వరలో సాధ్యం అనే అభిప్రాయం కలుగుతున్నది. 2015 తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉరిశిక్షలు అత్యధికంగా నమోదయ్యాయని, 2024 లో 15 దేశాలలో 1,500 మందికి పైగా మరణశిక్ష అమలు చేశారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వార్షిక నివేదిక వెల్లడించింది. మరణశిక్షలు 2024 నివేదిక ప్రకారం, 2024లో 1,518 మరణశిక్షలు నమోదయ్యాయి. 2015 తర్వాత అత్యధిక సంఖ్య (కనీసం 1,634) మధ్యప్రాచ్యంలో నమోదయ్యాయి. అయితే, వరుసగా రెండవ సంవత్సరం, మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాలు రికార్డు స్థాయిలో అత్యల్ప స్థాయి లో ఉన్నాయి. ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న చైనాలో ఉరి తీయబడినట్లు భావిస్తున్న వేలాది మంది వ్యక్తుల సంఖ్య లేదు, అలాగే ఉత్తర కొరియా, వియత్నాం కూడా మరణశిక్షను విస్తృతంగా ఆశ్రయిస్తున్నాయని తెలుస్తున్నది. పాలస్తీనా, సిరియాలో కొనసాగుతున్న సంక్షోభాల కారణంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక సంఖ్యను నిర్ధారించలేకపోయింది. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా దేశాలే మొత్తం మీద అమలులో ఉన్న మరణశిక్షల సంఖ్య పెరగడానికి కారణమయ్యాయి. మొత్తం మీద, ఈ మూడు దేశాలలో 1,380 మరణశిక్షలు అమలు అయ్యాయి. ఇరాక్ తన మరణశిక్షలను దాదాపు నాలుగు రెట్లు పెంచింది (కనీసం 16 నుండి 63కి). సౌదీ అరేబియా తన వార్షిక మరణశిక్షల సంఖ్యను రెట్టింపు చేసింది (172 నుండి కనీసం 345కు). ఇరాన్ గత సంవత్సరం కంటే 119 మందిని ఉరితీసింది (కనీసం 853 నుండి కనీసం 972లు). ఇవి తెలిసిన మొత్తం మరణశిక్షలలో 64%. 'మరణశిక్ష అనేది నేటి ప్రపంచంలో చోటులేని ఒక అసహ్యకరమైన నేరం. వేల కొద్దీ మరణశిక్షలకు కారణమని మేము విశ్వసించే కొన్ని దేశాలలో గోప్యత పరిశీలనను కప్పిపుచ్చుతూనే ఉన్నప్పటికీ, మరణశిక్షను నిలుపుకున్న రాష్ట్రాలు ఒక వివిక్త మైనారిటీ అని స్పష్టంగా తెలుస్తుంది. 2024లో కేవలం 15 దేశాలు మాత్రమే మరణశిక్షలను అమలు చేస్తున్నాయి. ఇది వరుసగా రెండవ సంవత్సరం రికార్డు స్థాయిలో అత్యల్ప సంఖ్య, ఇది ఈ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షనుండి దూరంగా ఉండటానికి సంకేతం' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. 'గత సంవత్సరం మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా కారణమయ్యాయి. తెలిసిన మరణశిక్షలలో 91% కంటే ఎక్కువ అమలు చేశారు. మానవ హక్కులను ఉల్లంఘించాయి. మాదకద్రవ్యాల సంబంధిత, ఉగ్రవాద ఆరోపణల కోసం ప్రజల ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా తీసుకున్నాయి. '2024లో అత్యధిక సంఖ్యలో మరణశిక్షలు అమలు చేసిన ఐదు దేశాలు చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యెమెన్. మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్న అధికారులు 2024 అంతటా, ప్రజాభద్రతను మెరుగుపరుస్తుందని లేదా జనాభాలో భయాన్ని కలిగించడానికి తప్పుడు నెపం తో నాయకులు మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చూసింది. కరోనా మహమ్మారి ముగిసినప్పటి నుండి మరణశిక్షలలో స్థిరమైన పెరుగుదల ధోరణిని నమోదు చేస్తున్న అమెరికాలో 25 మందికి ఉరిశిక్ష విధించారు. 2023లో విధించిన 23 మందికన్నా ఒకరికి ఎక్కువ. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ట్రంప్ 'హింసాత్మక రేపిస్టులు, హంతకులు, రాక్షసుల నుండి' ప్రజలను రక్షించడానికి మరణశిక్షను ఒక సాధనంగా పదేపదే ఉపయోగించారు. ఆయన అమానవీయ వ్యాఖ్యలు మరణశిక్ష నేరాలపై ప్రత్యేకమైన నిరోధక ప్రభావాన్ని కలిగి ఉందనే తప్పుడు కథనాన్ని ప్రోత్సహించాయి. మధ్యప్రాచ్య ప్రాంతంలోని కొన్ని దేశాలలో, మానవ హక్కుల రక్షకులు, అసమ్మతివాదులు, నిరసనకారులు, రాజకీయ ప్రత్యర్థులు, జాతి మైనారిటీలను నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షలను ఉపయోగించారు. 'పాలకులను సవాలు చేయడానికి ధైర్యం చేసేవారు అత్యంత క్రూరమైన శిక్షలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇరాన్, సౌదీ అరేబియాలో మాట్లాడేంత ధైర్యవంతులైన వారిని నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షను ఉపయోగించారు' అని ఆగ్నెస్ కల్లామార్డ్ పేర్కొన్నారు. '2024లో, ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్ తిరుగుబాటు సమయంలో ఇస్లామిక్ రిపబ్లిక్ స్థాపనను సవాలు చేసిన వ్యక్తులను శిక్షించడానికి ఇరాన్ మరణశిక్షను ఉపయోగించడంలో పట్టుదలతో ఉంది'.'గత సంవత్సరం వారిలో ఇద్దరు మానసిక వైకల్యం ఉన్న యువకుడితో సహా అన్యాయమైన విచారణలు, హింసతో కళంకితమైన 'ఒప్పుకోలు' తర్వాత తిరుగుబాటుకు సంబంధించి ఉరి తీయబడ్డారు. పాలకులు అధికారంపై తమ పట్టును బిగించుకోవడానికి ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో రుజువు చేసింది. 2011 నుండి 2013 మధ్య 'ప్రభుత్వ వ్యతిరేక' నిరసనలకు మద్దతు ఇచ్చిన దేశంలోని షియా మైనారిటీ జాతీయులను శిక్షించడానికి, రాజకీయ అసమ్మతిని నిశ్శబ్దం చేయడానికి సౌదీ అధికారులు మరణశిక్షను ఆయుధంగా ఉపయోగించడం కొనసాగించారు. ఆగస్టులో అల్-ఖైదాలో చేరడానికి సంబంధించిన ఉగ్రవాద సంబంధిత నేరాలకు అధికారులు అబ్దుల్ మజీద్ అల్-నిమ్రను ఉరి తీశారు. ప్రారంభ కోర్టు పత్రాలు నిరసనలలో పాల్గొనడాన్ని సూచిస్తున్నప్పటికీ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో మరణశిక్షలను తిరిగి అమలు చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించింది. బుర్కినా ఫాసో సైనిక అధికారులు సాధారణ నేరాలకు మరణ శిక్షను తిరిగి ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రకటించారు. 2024లో అమలు చేసిన ఉరిశిక్షలలో 40% కంటే ఎక్కువ మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు చట్టవిరుద్ధంగా అమలు చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, ప్రమాణాల ప్రకారం, మరణశిక్షను 'అత్యంత తీవ్రమైన నేరాలకు' పరిమితం చేయాలి. మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం ఈ పరిమితిని చేరుకోదు. 'చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, సింగపూర్‌లలో మాదకద్రవ్యాల సంబంధిత ఉరిశిక్షలు ప్రబలంగా ఉన్నాయి. దీనికి ఎటువంటి నిర్ధారణ సాధ్యం కానప్పటికీ బహుశా వియత్నాం అనేక సందర్భాల్లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారిపై అసమాన ప్రభావాన్ని చూపుతుందని స్పష్టమైంది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను తగ్గించడంలో ఇది ఎటువంటి నిరూపితమైన ప్రభావాన్ని చూపలేదు' అని ఆగ్నెస్ తెలిపారు. 'మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రోత్సహించే నాయకులు అసమర్థమైన, చట్టవిరుద్ధమైన పరిష్కారాలను ప్రతిపాదిస్తున్నారు. మాల్దీవులు, నైజీరియా, టోంగా వంటి మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్న దేశాలు, మానవ హక్కులను తమ మాదకద్రవ్య విధానాలలో కేంద్రంగా ఉంచడానికి వారిని ప్రోత్సహించాలి' అని సూచించారు. మరణశిక్షల సంఖ్య పెరిగినప్పటికీ, వాటిని అమలు చేసిన దేశాలు కేవలం 15 దేశాలు మాత్రమే. 113 దేశాలు పూర్తిగా రద్దు చేయగా, మొత్తం 145 దేశాలు చట్టంలో లేదా ఆచరణలో మరణశిక్షను రద్దు చేశాయి. 2024లో జింబాబ్వే సాధారణ నేరాలకు మరణశిక్షను రద్దు చేసే బిల్లుపై చట్టంగా సంతకం చేసింది. మొదటిసారిగా, ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మరణశిక్ష వాడకంపై తాత్కాలిక నిషేధంపై పదవ జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. మలేషియాలో మరణశిక్ష సంస్కరణలు కూడా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్న వ్యక్తుల సంఖ్యను 1,000 కంటే ఎక్కువ తగ్గించడానికి దారితీశాయి. ఇంకా అంతర్జాతీయంగా మరణశిక్షలు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం ప్రభావం చూపుతున్నది. జపాన్‌లో దాదాపు ఐదు దశాబ్దాలు మరణశిక్ష అనుభవించిన హకమడ ఇవావో సెప్టెంబర్ 2024లో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఇది 2025 వరకు కొనసాగింది. మార్చిలో, విచారణలో తీవ్రమైన లోపాలు ఉన్నప్పటికీ అలబామాలో మరణశిక్ష విధించబడిన నల్లజాతి వ్యక్తి రాకీ మైయర్స్‌కు అతని కుటుంబం, న్యాయ బృందం, మాజీ జ్యూరీ, స్థానిక కార్యకర్తలు, అంతర్జాతీయ సమాజం నుండి వచ్చిన పిలుపుల మేరకు క్షమాభిక్ష ప్రసాదించబడింది. మరణశిక్షను అంతం చేయాలని ప్రచారం చేయడానికి ప్రజలు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, అది నిజంగా పని చేస్తుంది అని ఆగ్నెస్ కల్లామార్డ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మరణశిక్షను ఆయుధంగా మార్చాలని నిర్ణయించుకున్న మైనారిటీ నాయకులు ఉన్నప్పటికీ, ఆటుపోట్లు మారుతున్నాయి. ప్రపంచం ఉరి నీడల నుండి విముక్తి పొందే వరకు ఇది సమయం మాత్రమే అంటూ అభిలాషను వ్యక్తం చేశారు.

## టెర్రరిస్టు రాణాను రప్పిస్తున్న భారత్

న్యూఢిల్లీ: 2008 ముంబై టెర్రరిస్ట్ దాడుల కేసులో ప్రధాన నిందితుడు పాకిస్తాన్‌కు చెందిన తహవూర్ రాణాను అమెరికా భారత్ కు అప్పగించింది. ప్రత్యేక విమానంలో తహవూర్ రాణాను ప్ర స్తుతం అమెరికానుంచి తీసుకువస్తున్నారు. మరి కొద్ది గంటల్లో భా రత్‌కు చేరుకుంటాడు. తనను భారత్ కు అప్పగించవద్దని వేడుకుంటూ, అమెరికా కోర్టుల కాళ్లా వేళ్లా పడ్డా, రాణాకు అమెరికా లో ఉండే అవకాశాలు మూసుకు పోయాయి. దాంతో అమెరికా సుప్రీంకోర్టు ఆదేశం మేరకు రాణాను మనకు అప్పగిస్తున్నారు. తన అప్పగింతను నిలిపి వేయాలని, స్టే ఇవ్వాలని చివరి క్షణంలో కూడా రాణా సుప్రీంకోర్టు ప్రధాన ఆయన తెలియజేశారు. అమెరికాకు దిగుమతి అయ్యే అన్ని వస్తువులపై వసూలు చేస్తున్న కనీస టారిఫ్ సొమ్ము కూడా ఇందులో ఉందని ఆయన చెప్పారు. కాగా, టారిఫ్‌ల విషయంలో చర్చలకు తాను సిద్ధమని ట్రంప్ మరొకమారు ప్రకటించారు. ఈ విషయంలో జపాన్, దక్షిణ కొరియా దేశాలు ముందుకు వచ్చాయని ఆయన తెలిపారు. ట్రంప్ జపాన్‌పై 24 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం ప్రతీకారర సుంకాలు విధించారు. దీనిపై చర్చించేందుకు ఆయా దేశాల ప్రతినిధులు వాషింగ్టన్ వస్తున్నారని ట్రంప్ తెలియజేశారు. మరొక వైపు తాను విధించిన ప్రతీకార సుంకాలకు చైనా ప్రతిగా 34 శాతం పన్నులు విధించడంపై ట్రంప్ మండిపడ్డారు. ఆయన చైనాపై అదనంగా 50 శాతం పన్ను విధించారు. చైనాపై గతంలో 20 శాతం పన్ను వసూలు చేస్తుండగా, ట్రంప్ 34 శాతం ప్రతీకార సుంకాలు విధించారు. తాజాగా 50 శాతం అదనపు సుంకాలతో చైనాపై అమెరికా విధించిన పన్ను మొత్తం 104 శాతానికి చేరింది. ఈ పన్నులు బుధవారం నుంచి అమలులోకి వచ్చినట్లు ట్రంప్ తెలిపారు.



## చెట్లను నరికివేస్తే చర్యలేవీ

**జింకలు చనిపోయినా పట్టించుకోరా**
**కంచెగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం**
**మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి**

**హైదరాబాద్,ఏప్రిల్10(జై భీమ్ న్యూస్):**

చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు-నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు. ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయాయని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదా.. అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పెండింగ్ బిల్లులు చెల్లించండి

మాజీ సర్పంచ్‌ల సంఘం డిమాండ్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులతో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు రాక సర్పంచ్లు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని చెప్పారు. ఈ రోజు, రేపు అంటూ బిల్లుల విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయకపోగా రేవంత్ ప్రభుత్వం మాజీ సర్పంచ్లపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని దుయ్యబట్టారు. పెండింగ్ బిల్లుల కోసం సీఎంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసినా ఫలితం కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను విడుదల చేసేంత వరకు ప్రతీ రోజు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లో సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లయ్య, కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రానికి భారీ హెచ్చరిక

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది. అయితే ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి. ఇవి తక్కువ నుంచి మోస్తారు భూకంప ప్రమాదాన్ని మాత్రమే సూచిస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న భూకంపాలు సంభవించాయి. అవి ఏమాత్రం నష్టం కలిగించలేదు. రామగుండం పరిసర ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే అవకాశం ఉందని అధికారిక సమాచారం. అయితే భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదే. కానీ నిర్ధారణలేని సమాచారంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఐఎండీకి సంబంధించిన అధికారులు చెబుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో గతంలో చిన్న నుంచి మోస్తారు తీవ్రత గల భూకంపాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఎర్త్‌క్వేక్ వెబ్ సైట్ మాత్రం రామగుండం సమీపంలో భూకంప ప్రమాదం వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో భూకంపాల రికార్డు కూడా పెద్దగా లేదు. కొద్ది సందర్భాల్లో స్వల్ప భూకంపాలు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. 1969 ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతంలో 5.1 తీవ్రత గల భూకంపం వచ్చింది. అది అప్పట్లో రాష్ట్రాన్ని బాగా ఊపేసిందని చెప్పొచ్చు. ఆ తరువాత 1998లో తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా 4.5 తీవ్రతతో ప్రకంపనలు నమోదు అయ్యాయి. అలాగే హైదరాబాద్‌లో 1984, 1999, 2013లో చిన్న భూకంపాలు మాత్రమే సంభవించగా... ప్రజలు ఒక్కసారిగా భయపడిపోయారు. కానీ ఎలాంటి ఆస్తి నష్టం కూడా సంభవించలేదు. అలాగే శ్రీశైలం డ్యాం పరిసరాల్లో కొన్ని సందర్భాల్లో భూమి కంపించినట్లు రికార్డు అయ్యాయి. అయితే భూకంపాల రాకను కచ్చితంగా అంచనాలు వేయడం ఇప్పటికీ శాస్త్రీయంగా సాధ్యం కాదు కాబట్టి భద్రతా చర్యలు తీసుకోవడం మంచిది. తెలుగు రాష్ట్రాల్లో భారీ భూకంపాలు సంభవించనప్పటికీ ప్రకృతి ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పడం కష్టం కాబట్టి అప్రమత్తంగా ఉండటం మంచిదన్నది అధికారుల మాట.

# చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు

## సీఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా జై భీమ్ న్యూస్**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని అన్నారు.

**చంద్రబాబు ఒక బ్రాండ్...**

ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ. 2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచుకుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్మరియు యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు.

**దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీ..**

ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి%ా% ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బాలల నేరాల నివారణపై అవగాహన సదస్సు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

బాలల నేరాల నివారణపై అవగాహనా సమావేశం సమాజంలో బాలల నేరాల నివారణపై అవగాహనా సమావేశంను గురువారం అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. వరంగల్ ఆటోనగర్ లోని ప్రభుత్వ బాలుర పరిరక్షణ గృహం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నందిరాం నాయక్ మాట్లాడుతూ బాలలను నేరాలలోనికి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రతి బాలుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వాలని, చెడు స్నేహితుల అనుభందాలను దూరంగా ఉంచాలన్నారు.

# బుద్ధుని జయంతిని జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు సంతోషంగా ఉంది

మహేష్ గోరానల్కర్

**బీదర్ జిల్లా (కర్ణాటక) జై భీమ్ న్యూస్ :**



ప్రపంచ శాంతి దూత గౌతమ బుద్ధుని జయంతిని జరుపుకోవాలని కర్ణాటక ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినందుకు సంతోషంగా ఉంది అని మహేష్ గోరానల్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండానికి వెలుగు వెలిగిన, శాంతి దూత అయిన తథాగత గౌతమ బుద్ధుని జయంతిని కర్ణాటక ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని పలు బౌద్ధ సంఘాలు, దళిత సంఘాలు, పార్టీలు ప్రభుత్వం చేస్తున్న నిరంతర డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, బుద్ధ జయంతిని ప్రతి సంవత్సరం కన్నడ మరియు సాంస్కృతిక శాఖ ప్రభుత్వం నిర్వహించడం పట్ల హర్షం, అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ విషయాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ గోర్నాల్కర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

# ఈ నెల 12న వైన్ షాపులు బంద్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

12న వైన్ షాపులు బంద్ తెలంగాణలో శనివారం వైన్ షాపులు బంద్ కానున్నాయి. హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్, సికింద్రాబాద్ 12వ తేదీన వైన్ షాపులు మూసివేయాలని హైదరాబాద్ సీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 12న ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 13న ఉదయం 6 గంటల వరకు వైన్ షాపులు బంద్ కానున్నాయి. అయితే స్టార్ హొటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు మాత్రం దీని నుంచి మినహాయింపు ఉండనుంది.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి చర్యలు చేపట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి, నూతన సహకార సంఘాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం, నూతన సంఘాల ఏర్పాటు సంబంధించిన అంశాలపై నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి, సహకార, వ్యవసాయ, పౌర సరఫరాలు, మత్స్య, మార్కెటింగ్, పశు సంవర్ధక మరియు డెయిరీ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. హనుమకొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, కొత్తగా ఏర్పాటుకు వచ్చిన ప్రతిపాదనలు జిల్లా సహకార అధికారి బి.సంజీవ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు వివరించారు. అందుకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బైలాలూ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపినారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఈ సేవల కామన్ సర్వీస్ సెంటర్లు, కిసాన్ సమృద్ధి కేంద్రాలు, మైక్రో ఏటీఎంలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను మరియు జనరిక్ ఔషద కేంద్రాల ఏర్పాటు గురించి అంశాలను సంజీవ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**


జిల్లాలో పలుచోట్ల ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజుల్లోగా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లు, తదితర అంశాలను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గన్ని సంచుల కొరత, ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీపీని మర్యాదపూర్వకంగా కలసిన అటవీ, ఎక్సైజ్ అధికారులు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లా అటవీశాఖ అధికారి అనౌజ్ అగర్వాల్, ఎక్సైజ్ విభాగం డిప్యూటీ కమిషనర్ అంజన్ రావులు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.





# రుతుమతి అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ

**గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలలిసురక్షితమైన ఆరోగ్యం కోసమే రుతుమతి అభియాన్**
**ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల సురక్షితమైన ఆరోగ్యం కోసమే (ఎబివిపి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రుతుమతి అభియాన్ కార్యక్రమాన్ని రూపోందించిందని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం లోని పద్మాక్షి హాస్టల్ లో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పూజ ఆధ్వర్యంలో నిర్వహించిన రుతుమతి అభియాన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థి పరిషత్ రుతుమతి అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు నెలసరి సమయంలో అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆ సమస్యలను సరైన పద్ధతి లో ఎదుర్కొనే పరిస్థితి లేకనే అట్టడుగు వర్గాల మహిళలు ఆనారోగ్యాలు కోని తెచ్చుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే విద్యార్థుల నుండి సెఫ్టీ ప్యాడ్స్ సేకరించి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలలకు అందజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించడమే కాదు దేశ వ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల మహిళల ఆరోగ్యం కోసం ఆలోచిస్తూ ఎబివిపి అనేక సామాజిక స్వచ్ఛందం కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అంతేకాదు నిస్వార్థంగా దేశం కోసం, ధర్మం కోసం, సమాజ హితం కోసం పని చేసే ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేయూ ఎబివిపి ఇంచార్జీ నిమ్మల రాజేష్, అధ్యక్షుడు మేరుగు సాయి, నాయకులు డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, గట్టు ప్రశాంత్, సంయుక్త , సాయి ప్రియ, ఎలేంద్ర, లడ్డూ, ఫణింద్ర తదితర 100 విద్యార్థినిలు పాల్గొన్నారు.




# అక్రమ అరెస్టులు అన్యాయం

**శాంతియుత మార్గంలో సమస్యలు పరిష్కరించాలి**
**విశ్వవిద్యాలయ అధికారులు ప్రతి సమస్యను ప్రభుత్వం వైపు దాటవేయొద్దు**
**శాంతియుతంగా సమస్యలు పరిష్కరించాలని ధర్న చేసిన యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం!**
**సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చూపాలి తప్ప, అరెస్టు చేసి అణచివేయాలని చూడటం అప్రజాస్వామిక చర్య!**
**ఆఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడ డా. పుల్ల శ్రీనివాస్**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

గురువారం సాంకేతిక ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ “కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న ఉద్యోగులను రెగ్యులర్ చేయొచ్చు అని ఆర్టికల్ 309 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సేవలను అప్‌గ్రేడ్ చేయవచ్చు అని రాజ్యాంగం చెబుతోంది. రాష్ట్ర ప్రభుత్వం చే నియమించబడిన గ్రూప్-1 సర్వీస్‌కు సంబంధించిన వారికి కన్ఫర్డ్ ఐఎఎస్ ఐపీఎస్ ఇస్తున్నారు కదా! వారి లాగానే యూనివర్సిటీ కాంట్రాక్ట్ ప్రొఫెసర్‌ల కు స్కేల్‌కు అప్‌గ్రేడ్ చేయొచ్చు. అని సుప్రీం కోర్టు పలు తీర్పులు చెప్పింది, గత 30 ఏళ్ల నుంచి పని చేస్తున్న వారిని రక్షించాలని తెలిపారు.” ఆర్టికల్ 309 పై సుప్రీంకోర్ట్ ముఖ్య నిర్ణయాలు. 1. లిబి ఎస్.యాదవ్ వెర్సెస్ హర్యానా రాష్ట్రం (1980) - ఆర్టికల్ 309 కింది నియమాలు లిప్రాథమిక హక్కులను (ఆర్టికల్ 14, 16) ఉల్లంఘించకూడదులి. 2. లిపంజాబ్ రాష్ట్రం వర్సెస్ కైలాస్ నాథ్ (1989) - గవర్నర్/రాష్ట్రపతి సేవా నియమాలను సవరించవచ్చు, కానీ న్యాయ సూత్రాలను పాటించాలి. 3. లిటి.ఎన్ . టీచర్స్ కేస్ (2023). 4.కాంట్రాక్ట్ ఉద్యోగులు లిలిశాశ్వతీకరణను హక్కుగా డిమాండ్ చేయలేరు కానీ ప్రభుత్వాలు లిలివారిని ఆర్టికల్ 309 కింద శాశ్వతంచేయవచ్చు. డిమాండ్స్: 1. యూనివర్సిటీ కాంట్రాక్ట్ ఉద్యోగులను యూజీసి స్కేల్‌కు అప్‌గ్రేడ్ చేయాలి. 2. శాంతియుతంగా ధర్న చేసిన ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయకూడదు. 3. విశ్వవిద్యాలయాలలో ప్రశాంత విద్యావాతావరణం కల్పించాలి. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై చర్యలు తీసుకుని, ఉద్యోగుల హక్కులను రక్షించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సాంకేతిక ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ రాము, ఉపాధ్యక్షుడు మెట్టు రవి, సంయుక్త కార్యదర్శి వై రవికుమార్, వై.బాబు కోశాధికారి వి ప్రేమసాగర్ పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ రాయబారిగా అర్కెన్సా మాజీ గవర్నర్



అర్కెన్సా మాజీ గవర్నర్ మైక్ హక్బీని ఇజ్రాయిల్ రాయబారిగా నియమించినట్లు అమెరికా సెనెట్ నిర్ధారించింది. అమెరికా అధ్యక్షులు ట్రంప్ బుధవారం హక్బీని ఇజ్రాయిల్‌కి అమెరికా రాయబారిగా నియమిస్తూ కమిషన్‌పై సంతకం చేశారు.అంతకు ముందుగా అమెరికా సెనెట్ 53-46 ఓట్ల తేడాతో ఆయనను ధ్రువీకరించింది. హక్బీ నియామకం అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. కొత్త పదవిలో ఆయన అధ్బుతంగా రాణిస్తారని అన్నారు. ఈ సందర్భంగా హక్బీ అధ్యక్షులు ట్రంప్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రాయబారిగా విధులు నిర్వహించేందుకు ఎదురుచూస్తున్నానని అన్నారు. ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ఒక ప్ర కటన విడుదల చేశారు. ఇజ్రాయిల్ - అమెరికా కూటమికి ఇది గొప్ప రోజు అని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మీతో కలిసి పనిచేసేందుకు తాను ఎదురుచూస్తున్నానని ఆ ప్రకటనలో అన్నారు.

# దక్షిణ కొరియా అధ్యక్ష పదవికి ప్రతిపక్ష నేత పోటీ

దక్షిణ కొరియా ప్రతిపక్ష నాయకుడు లీ జే-మ్యుంగ్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు గురువారం ప్రకటించారు. డిసెంబర్ లో మార్షల్ లా ప్రకటించిన మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అభిశంసనను ఎదుర్కొన్నారు. దీంతో అధ్యక్ష ఎన్నికలు జూన్ 3న జరగనున్నాయి. ఈ మేరకు అసమానతలను పరిష్కరించడం, ఆర్థిక వృద్ధిపై దృష్టి పెడతానని లీ హామీ ఇచ్చారు. 2022 అధ్యక్ష ఎన్నికల్లో యూన్‌పై పోటీ చేసిన 61 ఏళ్ల లీ దేశ చరిత్రలోనే అతి తక్కువ తేడాతో ఓడిపోయారు. కానీ గత సంవత్సరం ఆయన తన లిబరల్ డెమోక్రటిక్ పార్టీని పార్లమెంటరీ ఎన్నికల్లో భారీ విజయం వైపు నడిపించారు. లిబరల్ ఓటర్ల నుండి బలమైన మద్దతు పొందుతున్నారు. ఏప్రిల్ 9న లీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా పదవీ విరమణ చేశారు. తన ఎన్నికల ప్రచారంపై దృష్టి పెట్టడానికి సిద్ధమవుతున్నారు. ఏప్రిల్ 4న ప్రకటించిన గాలప్ పోల్ ప్రకారం 34% మంది లీ జే-మ్యుంగ్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం ఉందని తెలిపారు.




# యూనివర్సిటీలపై ఆగని ట్రంప్ ప్రతీకార చర్యలు

అమెరికాలోని డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం అక్కడి యూనివర్సిటీలకు నిధులను నిలిపివేసే పరంపరను కొనసాగిస్తున్నది. ప్రతీకార చర్యలకు దిగుతోంది. డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం కార్నెల్ విశ్వవిద్యాలయానికి 1 బిలియన్ డాలర్లు, నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీకి 790 మిలియన్ డాలర్లకు పైగా నిధులను స్తంభింపజేసింది. పౌర హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ట్రంప్ యంత్రాంగం రెండు సంస్థలపై దర్యాప్తు చేస్తున్నది. ఈ నేపథ్యంలో నిధులను నిలిపివేసింది. పేరు వెల్లడించటానికి ఇష్టపడని యూఎస్ అధికారి ఒకరు ఈ విషయాన్ని తెలిపారు. ”నిలిపివేయబడుతున్న నిధులలో ఎక్కువగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, రక్షణ సమాఖ్య విభాగాలకు సంబంధించిన గ్రాంట్లు, కాంట్రాక్టులు ఉంటాయి” అని సదరు అధికారి వివరించారు. పాలస్తీనా అనుకూల క్యాంపస్ నిరసనలు, వైవిధ్యం, సమానత్వం, ఇన్‌క్లూషన్ ప్రోగ్రామ్స్, ట్రాన్స్‌జెండర్ పాలసీలపై ఆందోళనల కారణంగా ట్రంప్ యంత్రాంగం విశ్వవిద్యాలయాల నుంచి ఫెడరల్ ఫండ్స్ నిలిపివేస్తామని బెదిరించింది. గతనెలలో, కార్నెల్, నార్త్‌వెస్టన్‌తో సహా 60 విశ్వవిద్యాలయాలకు ఒక లేఖను పంపింది. పాఠశాలలు తాను వర్ణించిన యాంటీసెమిటిజం (యూదువ్యతిరేకత) ను పరిష్కరించటంలో విఫలమైనట్టు సమీక్షలో తేలితే అమలు చర్యలు ఉంటాయని హెచ్చరించింది. మొత్తం నిధుల స్తంభన, విలువకు సంబంధించి అధికారిక నోటిఫికేషన్ అందనప్పటికీ.. రక్షణ, ఆరోగ్యం, సైబర్ భద్రతలో పరిశోధనలకు సంబంధించి రక్షణ శాఖ నుంచి పని నిలిపివేత ఉత్తర్వులు అందాయని కార్నెల్ విశ్వవిద్యాలయం పేర్కొన్నది. ప్రభుత్వం నుంచి మరిన్ని వివరాలు కోరుతున్నట్టు తెలిపింది. నిధుల స్తంభనపై మీడియా నివేదికలను నార్త్‌వెస్టన్ విశ్వవిద్యాలయం అంగీకరించింది. కానీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ రాలేదని వివరించింది. కొనసాగుతున్న దర్యాప్తునకు సహకరిస్తున్నట్టు విశ్వవిద్యాలయం వివరించింది.

## పది రోజుల్లో కూతురు పెళ్లి.. అంతలోనే కాబోయే అల్లుడితో అత్త పరార్

పదిరోజుల్లో కూతురు పెళ్లి. శుభలేఖలు వచ్చేశాయి. బంధువులకు పంచడమే తరువాయి.. ఈ తరుణంలో అత్త కాబోయే అల్లుడితో వెళ్లిపోయింది. పోతూ పోతూ, కూతురి పెళ్లికోసం దాచిన మూడున్నర లక్షల రూపాయల నగదు, ఐదులక్షల రూపాయల విలువ చేసే ఆభరణాలనూ మూట కట్టుకుని పోయిందట ఆ మహాతల్లి. ఉత్తరప్రదేశ్ లోని అలీగఢ్ లోని మద్రక్ పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామంలో ఈ ఘటన జరిగింది.తన తల్లి అనిత, తన కాబోయే భర్తతో చేసిన నిర్వాకాన్ని చెప్పి ఆ వధువు శివానీ కన్నీరు పెట్టుకుంది. ఏప్రిల్ 16న రాహుల్ తో తన పెళ్లి కావల్సి ఉందని, కానీ మొన్న ఆదివారం నాడు తన తల్లి రాహుల్ తో లేచిపోయిందని శివాని తెలిపింది. తన తల్లి రాహుల్ తో మూడు, నాలుగు నెలలుగా గంటల కొద్దీ ఫోన్ లో మాట్లాడేదని, ఇలా జరుగుతుందని అనుకోలేదని, ఇంట్లో 10 రూపాయలు కూడా లేకుండా నగదు,నగలు మొత్తం అనిత ఊడ్చుకు పోయిందని ఆ అమ్మాయి చెప్పింది.ఆమె తండ్రి జితేంద్ర కుమార్ బెంగళూరులో దుకాణం నడుపుతాడు. తన భార్య, కాబోయే అల్లుడితో కలిసి వెళ్లిపోయిందని తెలిసిన తర్వాత, పోలీసులకు తన భార్య కన్పించడం లేదని ఫిర్యాదు చేశాడు.వాళ్లు ఎలా పోయినా, అమ్మాయి పెళ్లికి కోసం దాచిన నగలు, నగదు ను పోలీసులు రికవరీ చేస్తే చాలు అంటున్నాడు జితేంద్ర కుమార్. తన భార్య కాబోయే అల్లుడితో ఫోన్ లో గంటలకొద్దీ మాట్లాడుతోందని తెలిసినా, కొన్ని రోజుల్లో కూతురు పెళ్లి ఉండడంతో ఆమెను ఏమీ అనలేదని చెప్పుకొచ్చాడు ఆయన. అనితకు, రాహుల్ కూ ఫోన్ చేసినా వారి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 2040 నాటికి చంద్రుడిపైకి భారత వ్యోమగామి



2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగామి కాలు మోపుతాడని, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఆశాభావం వెలిబుచ్చారు. ఓ ఆంగ్లఛానల్ ఏర్పాటు చేసిన ‘రైజింగ్ భారత్ సమ్మిట్ 2025’ లో ఆయన భారత అంతరిక్ష భవిష్యత్ ప్రణాళికలపై మాట్లాడారు. 2035 నాటికి భారత్ స్వంతంగా అంతరిక్ష కేంద్రాన్ని సమకూర్చుకుంటుందని వెల్లడించారు. చంద్రయాన్ 3 మిషన్‌లో భాగంగా ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగడంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకున్న తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమి పైకి తీసుకొచ్చేందుకు భారత అంతరిక్షపరిశోధన సంస్థ (ఇస్రో) 2027లో చంద్రయాన్ 4 ప్రయోగాన్ని చేపట్టనున్నది. చంద్రుడి పైకి భారత వ్యోమగామిని పంపించేంతవరకు చంద్రయాన్ శ్రేణి ప్రయోగాలు కొనసాగుతూనే ఉంటాయని ఇస్రో ఇప్పటికే వెల్లడించింది. ఇక భారత తొలి మానవసహిత అంతరిక్షయాత్ర గగన్‌యాన్‌ను వచ్చే ఏడాది చేపట్టనున్నారు.

# దీటుగా స్పందించిన చైనా

బీజింగ్ : అమెరికా టారిఫ్‌లపై చైనా దీటుగా స్పందిస్తోంది. అమెరికా నుండి వచ్చే దిగుమతులపై టారిఫ్‌లను 84శాతానికి పెంచింది. గత వారం అమెరికా దిగుమతులపై 34శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించిన చైనా బుధవారం అదనపు ప్రతీకార చర్యల్లో భాగంగా ఆ టారిఫ్‌లను 84శాతానికి పెంచింది. బుధవారం అర్ధరాత్రి 12.01 గంటల (గురువారం) నుండి అమల్లోకి వస్తాయని కస్టమ్స్ టారిఫ్ కమిషన్ ప్రకటించింది. అమెరికాకు చైనా చేసే ఎగుమతులపై ట్రంప్ ప్రకటించిన 104శాతం టారిఫ్‌లు బుధవారం నుండి అమల్లోకి వచ్చాయి. వైట్‌హౌస్‌తో టారిఫ్‌ల విషయమై చర్చలు జరుపుతారా లేదా అని ప్రశ్నించగా చెప్పడానికి చైనా ప్రభుత్వం తిరస్కరించింది. అమెరికా మరింతగా తన ఆర్థిక, వాణిజ్య ఆంక్షలను పెంచడానికే సిద్ధపడినట్లైతే అవసరమైన ప్రతీకార చర్యలు తీసుకోవడానికి చైనా ధృఢ నిశ్చయంతో వుందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన శ్వేత పత్రం పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వ మొదటి హయాంలో జరిగిన వాణిజ్య ఒప్పందంలో చేసిన హామీలను అమెరికా గౌరవించడం లేదని శ్వేతపత్రం పేర్కొంది. కాగా, టారిఫ్‌ల విషయంలో బేరసారాలు జరిపే అంశంపై చైనా ఇప్పటివరకు ఆసక్తిగా లేదని విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ బుధవారం వ్యాఖ్యానించారు. పొరుగు దేశాలతో ఉమ్మడి భవిష్యత్తుతో కూడిన సమాజాన్ని నిర్మించాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ బుధవారం పిలుపునిచ్చారు. పొరుగు దేశాలతో చైనా కార్యకలాపాలకు కొత్త పునాదిని వేయడానికి కృషి చేయాలన్నారు. పొరుగుదేశాలతో సంబంధాలపై మంగళ, బుధవారాల్లో బీజింగ్‌లో నిర్వ హిస్తున్న సదస్సులో జిన్‌పింగ్ పై వ్యాఖ్యలు చేశారు. నూతన శకంలో పొరుగు దేశాలతో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు చైనా చేసిన కృషి, అనుభవాలు, సాధించిన విజయాలను జిన్‌పింగ్ తన ప్రసంగంలో వివరించారు. ప్రస్తుత పరిస్థితులను శాస్త్రీయంగా విశ్లేషించారు. తదుపరి దశలో పొరుగు దేశాలకు సంబంధించి చేపట్టాల్సిన కార్యకలాపాలు, లక్ష్యాలు, కర్తవ్యాలు, ఆలోచనలు, చర్యలను వివరించారు. విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంతో పాటు సరఫరా గొలుసును మెరుగుపరిచి వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయాలని పొరుగుదేశాలకు సూచించారు.



# ముదిరిన వాణిజ్య యుద్ధం

అగ్రదేశాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. చైనా



నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 104 శాతం టారిఫ్‌లు అమలు చేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఇవి ఏప్రిల్ 9 నుంచి అమలులోకి రానున్నాయని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. దీనికి చైనా కూడా దీటుగా బదులిచ్చింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 84 శాతానికి పెంచుతున్నట్లు చైనా తెలిపింది. కొత్త సుంకాలను ఏప్రిల్ 10 నుంచి అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఇంతక్రితం ఏప్రిల్ 2 నుంచి చైనా దిగుమతులపై 54 శాతం సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 34 శాతం సుంకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. దీనిపై ట్రంప్ తీవ్ర అభ్యంతరం, ఆగ్రహం వ్యక్తం చేశారు. 34 శాతం సుంకాలను వెనక్కి తీసుకోకపోతే అదనంగా 50 శాతం టారిఫ్‌లు అమలు చేస్తానని సోమవారం హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికను లెక్కచేయకపోవడంతో సుంకాలను 104 శాతం పెంచింది. ఎత్తుకు పై ఎత్తులతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు వాణిజ్య యుద్ధానికి దిగడంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపడుతోన్నాయి. ఈ పరిణామాలు వర్ధమాన దేశాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా కేవలం 10 శాతం సుంకాలు విధిస్తూ వచ్చింది. దీన్ని తాజాగా పది రెట్లకు పెంచినట్లయ్యింది. చైనా బాటలోనే కెనడా కూడా తాజాగా కొరఢా ఝులిపించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వాహనాలు, వాటి పరికరాలపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు స్పష్టం చేసింది. యుఎస్ నుంచి ఆ దేశం ప్రతీ ఏడాది 67వేల యూనిట్ల వాహనాలను దిగుమతి చేసుకుంటుంది.

# త్వరలో ఔషధాలపై యుఎస్ టారిఫ్‌ల మోత



ప్రతీకార సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరలేపిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఔషధ రంగాన్ని టార్గెట్ చేసుకున్నారు. త్వరలోనే ఔషధ ఉత్పత్తులపై సుంకాల మోత మోగించనున్నట్లు ప్రకటించారు. అమెరికాకు దిగుమతయ్యే ఔషధ ఉత్పత్తులపై భారీ ఎత్తున సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. మంగళవారం రాత్రి నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెషనల్ కమిటీ కార్యక్రమంలో మాట్లాడుతూ.. యుఎస్ ఫార్మా ఉత్పత్తులు తయారు కావడం లేదన్నారు. అందుకే ఇతర దేశాల నుంచి వచ్చే ఔషధ ఉత్పత్తులపై సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో చైనా సహా వివిధ దేశాల్లోని ఫార్మా కంపెనీలన్నీ అమెరికాకు తరలివస్తాయని, ఇక్కడ తమ ప్లాంట్లను తెరుస్తాయని పేర్కొన్నారు. ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు పెద్ద ఎదురుదెబ్బే అని నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికాకు భారత్ నుంచి 9 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.78వేల కోట్లు)విలువైన ఔషధాలు ఎగుమతి అవుతున్నాయి. భారత్ చేసుకుంటున్న దిగుమతులతో పోల్చితే ఇది 10 రెట్లు అధికం. అమెరికాలో లభించే జనరిక్ ఔషధాల్లో దాదాపు 70 శాతం దిగుమతి అయినవే. ఇందులో సుమారు 50 శాతం భారత్ నుంచి వెళ్లినవే కావడం విశేషం.

# ఒంటిమిట్ల కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**28 కౌంటర్లలో భక్తులకు తలంబ్రాల పంపిణీ**

**తిరుమల,ఏప్రిల్10(జై భీమ్ న్యూస్):**

ఒంటిమిట్ట రామాలయంలో శనివారం జరగనున్న శ్రీసీతారాముల కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకోసం టిటిడి భారీగా ఏర్పాట్లు చేయడంతో పాటు, లడ్డూలను కూడా సిద్ధంచేసింది. ఈ మేరకు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో సమీక్ష నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు పట్టు-వస్త్రాలు సమర్పించనున్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని 147 గ్యాలరీల్లో 60వేల మంది వీక్షించేలా ఏర్పాట్లు- చేశారు. ప్రతి గ్యాలరీలో పారామెడికల్, పోలీసులు, శ్రీవారి సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కల్యాణ వేదిక వద్ద తలంబ్రాల పంపిణీకి తొలిసారిగా 28 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు తలంబ్రాలు, లడ్డూ, కంకణం, అన్నప్రసాదాలు అందించనున్నారు. కాలినడకన వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. షెడ్ల వద్ద పానకం, మజ్జిగ, చలివేంద్రం, కూలర్లు ఏర్పాటు చేశారు. ఆలయ సమీపంలో క్యూలైన్లలో వెళ్లే భక్తుల కోసం జర్మన్ షెడ్లు, సీతారాముల కల్యాణోత్సవం వీక్షించేలా 23 ఎల్ఈడీ స్కీన్లు ఏర్పాటు- చేశాం. 2,500 మంది పోలీసులు, 400 మంది తితిదే విజిలెన్స్ సిబ్బందితో భద్రతా కల్పిస్తున్నాం. ఆలయ పరిసరాల్లో 130 సీసీ కెమెరాలు, 7 డ్రోన్లతో పర్యవేక్షిస్తామని తెలిపారు.




# ఆర్బీఐ కీలక నిర్ణయం..

సాధారణంగా బ్యాంకుల నుంచి గానీ ఇతర సంస్థల నుంచి రుణాలు తీసుకోవాలంటే ఎంతో ప్రాసెస్ ఉంటుంది. చివరకు అది వస్తుందా? రాదా అనేది గ్యారంటీ ఉండదు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటేనే రుణం అందే అవకాశం ఉంటుంది. కానీ బంగారంపై ఎలాంటి ప్రాసెస్ లేకుండా సులభంగా నిమిషాల్లోనే రుణాలు తీసుకోవచ్చు. ప్రస్తుతం బంగారం రుణాల పనితీరుపై గత ఏడాది సెప్టెంబర్ 30న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. బంగారంపై రుణాలు, మూలం, బంగారం మూల్యాంకన ప్రక్రియ, డబ్బు వినియోగాన్ని పర్యవేక్షించడం, వేలం పాటల పారదర్శకత, రుణం నుంచి విలువ నిష్పత్తిలో లోపాలను ఆ సమయంలో తన నివేదికలో హైలైట్ చేసింది ఆర్బీఐ. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు అందించే బంగారం రుణాలపై ప్రస్తుతం తిరిగి చెల్లింపులు బుల్లెట్ మాదిరిగా అవలంబిస్తున్నాయని పేర్కొంది. అంటే లోన్ తీసుకున్న కస్టమర్ ప్రతినెలా దాని వడ్డీని మాత్రమే చెల్లిస్తారు. అయితే పూర్తి రుణం మొత్తాన్ని చెల్లించిన తర్వాతే వారి నగలు వారికి తిరిగి ఇస్తారు. అయితే వినియోగదారుడు కోరుకుంటే అతను మధ్యో పాక్షిక చెల్లింపులు కూడా చేసుకోవచ్చు. ప్రస్తుత బంగారు రుణాల నమూనా బ్యాంకులతోపాటు సామాన్య ప్రజలకు కూడా ప్రమాదకరమని రిజర్వ్ బ్యాంక్ భావిస్తోంది. డిఫాల్ట్ కారణంగా సాధారణ కస్టమర్లు తమ నగలను బ్యాంక్ నుంచి రీడిమ్ చేసుకోలేకపోతున్నారని తెలిపింది.బ్యాంకు కూడా వారి రుణం చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా, బంగారం రుణాలపై హోం లోన్స్ వంటి ఈఎంఐ విధానాన్ని ఏర్పాటు చేయడం మంచిది. ఇది సామాన్యులకు బంగారంపై తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో సులభతరం అవుతుంది. ఇలాంటి సమయంలో డిఫాల్ట్ వంటి పరిస్థితి ఉండదని ఆర్బీఐ భావిస్తోంది. ప్రస్తుతం బంగారం రుణాలు బంగారం ధరలు హెచ్చుతగ్గులపై ఆధారపడి ఉంటుంది. బంగారం ధరలు తగ్గితే లోన్ మొత్తం తగ్గే అవకాశాలు ఉంటాయి. బంగారం ధరలు పెరిగినట్లయితే వినియోగదారులు తమ ఆభరణాలకు తక్కువ విలువను పొందుతారు. ఎందుకంటే వారు పొందే లోన్ మొత్తం పాత బంగారం ధరలపై ఆధారపడి ఉంటుంది.

# వడ్డీ రేట్లు తగ్గింపు జిడిపిపై టారిఫ్ దెబ్బ




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండో సారి వడ్డీ రేట్లను తగ్గించింది. రెపో రేటులో 0.25 శాతం కోత పెట్టాలని నిర్ణయించామని ఆర్‌బిఐ గవర్నర్ సంజరు మల్హోత్రా తెలిపారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గనుంది. ఇంతక్రితం ఫిబ్రవరిలో వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. స్థిర విధానం నుంచి సర్దు బాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్‌బిఐ తాజా నిర్ణయంలో గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణాలపై వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చి తులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించనున్నాయని సంజరు మల్హోత్రా పేర్కొన్నారు. భారత జిడిపిపై సుంకాల ప్రభావంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత వాణిజ్య యుద్ధ భయాలు, ముఖ్యంగా అమెరికా నుంచి సుంకాల పెంపు కారణంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించవచ్చున్నారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5 శాతానికి తగ్గొచ్చున్నారు. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ మారక నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని.. ఇవి రాబోయే 11 నెలల దిగుమతులకు సరిపోతాయన్నారు.

# క్రెడిట్ కార్డ్ నుండి నగదు ఉపసంహరించుకోవడం వల్ల నష్టాలు...




నేటి ప్రపంచంలో క్రెడిట్ కార్డులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మీకు నగదు కొరత ఉన్నప్పుడు అవి మీ ఖర్చులను సులభంగా నిర్వహించడంలో మీకు సహాయపడతాయి. క్రెడిట్ కార్డుల ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి తిరిగి చెల్లించడానికి గ్రేస్ పీరియడ్. ఈ సమయంలో మీరు మీ బ్యాలెన్స్ చెల్లిస్తే, మీకు ఎటువంటి వడ్డీ ఛార్జీలు ఉండవు. అదనంగా అనేక క్రెడిట్ కార్డులు వివిధ ఆఫర్లు, డిస్కౌంట్లతో వస్తాయి. ఇది మాత్రమే కాదు, క్రెడిట్ కార్డులు క్యాష్ అడ్వాన్స్ అనే ఫీచర్ ద్వారా నగదు ఉపసంహరణలను కూడా అనుమతిస్తాయి. ఇది సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, ఇది చాలా ఖరీదైనది కూడా కావచ్చు. మీరు మీ క్రెడిట్ కార్డుతో నగదు లావాదేవీ చేస్తే, మీరు గణనీయమైన ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. లావాదేవీ పూర్తయిన తర్వాత, దాని గురించి చింతించడం వల్ల మీకు ఎటువంటి ఉపశమనం లభించదు. ముందుగానే జాగ్రత్త పడటం ముఖ్యం. అన్ని క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు నగదు ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. కానీ మీరు యాక్సెస్ చేయగల మొత్తం మీ కార్డు పరిమితిపై ఆధారపడి ఉంటుంది. చాలా బ్యాంకులు మీ మొత్తం క్రెడిట్ పరిమితిలో 20 నుండి 40 శాతం వరకు నగదు ఉపసంహరణలను అనుమతిస్తాయి. ఉదాహరణకు మీ క్రెడిట్ పరిమితి రూ. 5 లక్షలు అయితే, మీరు రూ. 1 లక్ష నుండి రూ. 2 లక్షల మధ్య నగదు ఉపసంహరించుకోవచ్చు.

# ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా పతంజలి!




స్వామి రామదేవ్, ఆచార్య బాలకృష్ణల నాయకత్వంలో పతంజలి ఆయుర్వేదం భారతీయ ఆయుర్వేదాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. సహజ, సేంద్రీయ ఉత్పత్తులతో, విశ్వసనీయత, సరసమైన ధరలతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఇ-కామర్స్, బలమైన పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రపంచ మార్కెట్లో పతంజలి విస్తరిస్తోంది. రైతులకు మద్దతుగా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న పతంజలి, ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి పెడుతోంది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ కృషి కారణంగా పతంజలి ఆయుర్వేదం ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదాన్ని ప్రోత్సహించే ప్రపంచ శక్తిగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలనే కలను నెరవేర్చడంలో సంస్థ ముఖ్యమైన చర్యలు తీసుకుంటోంది. పతంజలి విదేశాల్లో ప్రజాదరణ పొందటానికి కారణం స్వదేశీ బ్రాండ్‌గా దానికి ఉన్న గుర్తింపు. పతంజలి కంపెనీ కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదని, మొత్తం సమాజం, మానవ సంక్షేమం పట్ల బాధ్యత వహించాలని యోగా గురువు స్వామి రాందేవ్ అన్నారు. ఇప్పుడు అది ఒక ఉద్యమంగా ముందుకు సాగుతోంది. రాందేవ్ మాట్లాడుతూ.. పతంజలి ఉత్పత్తులు ప్రజలు సహజ జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహిస్తాయి. విదేశాల్లోని వినియోగదారులు పతంజలి ఉత్పత్తులను ఎంతగానో ఆదరిస్తున్నారు. ప్రపంచంలోని అనేక దేశాలలో కోట్లాది మంది పతంజలి ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. ఈ ఉత్పత్తులు ఆధునిక, సేంద్రీయ, సాంప్రదాయ ప్రత్యామ్నాయాలకు పర్యాయపదంగా మారాయి. పతంజలి ఆరోగ్యం, విద్య, ఆధ్యాత్మికత, మానవ సంక్షేమానికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి పెడుతోంది. పతంజలి సేంద్రీయ ద్రావణాల ప్రయోజనాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పతంజలి అంతర్జాతీయంగా తనను తాను విస్తరించుకుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో కూడా తన ఉనికిని పెంచుకోవాలని యోచిస్తోంది. ఇది కాకుండా, దాని ఉత్పత్తులు పతంజలి ఆన్‌లైన్ స్టోర్ నుండి వినియోగదారులకు సులభంగా లభిస్తాయి. పతంజలి ఆయుర్వేద తన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం, వెల్నెస్‌ను ప్రోత్సహించడానికి చురుకుగా పనిచేస్తోంది. ఇందులో ఆహార పదార్థాలు, మందులు, శరీర సంరక్షణ ఉత్పత్తులు, మూలికా వస్తువులు, పుస్తకాలు ఉన్నాయి. మార్కెట్లో లభించే ఇతర రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే తమ ఉత్పత్తులన్నీ సహజమైనవి, సేంద్రీయమైనవి, సురక్షితమైనవని కంపెనీ పేర్కొంది. పతంజలి ఉత్పత్తుల ధర, సులభంగా లభ్యత కారణంగా వినియోగదారులు వాటి వైపు ఆకర్షితులవుతున్నారు.

# ఆ ఒక్కటి మార్చుకుంటే ఆర్సీబీకి అడ్డుండదు!




ఐపీఎల్ 2025లో ఆర్సీబీ మంచి ప్రదర్శన కనబరుస్తోంది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. 4 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు సాధించింది. ఇక తమ ఐదో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ సీజన్‌లో ఓటమి ఇప్పటి వరకు ఓటమి ఎరుగని జట్టుగా ఉన్న డీసీకి ఆర్సీబీ తొలి ఓటమిని రుచి చూపిస్తుందా? లేదా? అన్నది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది. అలాగే ఆర్సీబీ ఇప్పటి వరకు గెలిచిన మూడు మ్యాచ్‌లు కూడా బెంగళూరు బయట గెలిచింది. కేకేఆర్‌ను కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో, సీఎస్‌కేను చెన్నైలోని చెపాక్‌లో, ముంబై ఇండియన్స్‌ను వాంఖడేలో ఓడించింది. ప్రత్యర్థి జట్టు వాళ్ల సొంత మైదానంలో ఓడించడం చిన్న విషయం కాదు. కానీ, ఆర్సీబీ మూడు పెద్ద టీమ్స్‌ను, గత 17 సీజన్స్‌లో ఏకంగా 13 కప్పులు గెలిచిన ఈ మూడు టీమ్స్‌ను వారి హోం గ్రౌండ్‌లో మట్టి కరిపించింది. కానీ, గుజరాత్ టైటాన్స్‌తో తమ సొంత స్టేడియం.. చిన్నస్వామిలో ఆర్సీబీ ఓటమి పాలైంది. మరి ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు.. గురువారం ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిన్న స్వామి స్టేడియంలో ఓడించి.. డీసీకి తొలి ఓటమి, సొంత గడ్డపై గెలుపును ఆర్సీబీ సాధిస్తుందో లేదో చూడాలని క్రికెట్ అభిమానులంతా చాలా ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. మరి చాలా కాలంగా ఆర్సీబీకి వాళ్ల హోం గ్రౌండ్‌లో అంత మంచి రికార్డ్ లేదు. ఈ సారైనా దాన్ని మార్చుకుంటుందో లేదో చూడాలి. ఓ వేళ ఢిల్లీపై ఆర్సీబీ గెలవాలంటే మాత్రం.. చిన్నస్వామి స్టేడియంలో వాళ్ల బౌలింగ్ మరింత స్ట్రాంగ్ అవ్వాలి. గతంలో ఏ సీజన్‌లో లేని విధంగా ఆర్సీబీ బౌలింగ్ ఎటాక్ స్ట్రెంతెన్ అయినప్పటికీ.. చిన్నస్వామి స్టేడియంలో వాళ్ల బౌలింగ్ అంత ఇంప్యాక్ట్‌ఫుల్‌గా లేదు. ఈ సీజన్‌లో అక్కడ ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడినప్పటికీ.. హోం గ్రౌండ్‌లో ప్రత్యర్థి టీమ్స్‌కు అవకాశం ఇవ్వకపోవడమే మంచిది. ముందుగా ఇంట గెలిచి రచ్చ గెలవమంటారు.. కానీ, ఆర్సీబీ రచ్చ గెలుస్తుంది, కానీ, ఇంట ఓడిపోతుంది. ఆ పరంపరను బ్రేక్ చేయాలంటే.. క్రమశిక్షణతో బౌలింగ్ చేయాలి. ఎందుకంటే.. చిన్నస్వామి స్టేడియం పేరుకు తగ్గట్లే.. చిన్నగా ఉంటుంది. బౌండరీలు చాలా ఈజీగా కొట్టొచ్చు.. ఇలాంటి స్టేడియంలో బౌలర్లు ఎఫెక్టివ్‌గా లేకుంటే.. ప్రత్యర్థి బ్యాటర్లు ఈజీగా కొట్టేస్తారు. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అదే జరిగింది. సో.. డీసీని ఓడించాలన్నా.. సొంత గడ్డపై గెలవాలన్నా.. ఆర్సీబీ బౌలర్ల చేతుల్లోనే ఉంది.

# అదే మా కొంప ముంచింది!

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైంది. గుజరాత్ 217 పరుగుల భారీ స్కోరు నమోదు చేయగా, లక్ష్య ఛేదనలో రాజస్థాన్ 159 పరుగులకే ఆలౌట్ అయ్యింది. హెట్మయర్, సంజు శాంసన్ ఆకట్టుకున్నప్పటికీ మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ సంజు ఓటమికి 15–20 అదనపు పరుగులే కారణమని, గేమ్ టర్నింగ్ పాయింట్ తన వికెట్ అని వెల్లడించాడు. ఐపీఎల్ 2025లో మరో ఆసక్తికర పోరు ముగిసింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఘోర పరాజయం పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టాపార్డర్ చెలరేగిపోవడంతో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో ముఖ్యంగా సాయి సుదర్శన్ అదరగొట్టాడు. అతను 53 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సర్లతో 82 పరుగులు చేసి గుజరాత్‌ను భారీ స్కోర్‌కి చేర్చాడు. జోస్ బట్లర్ (36), షారుక్ ఖాన్ (36), రాహుల్ తెవాటియా (24), రషీద్ ఖాన్ (12) లు కూడా ఆకట్టుకున్నారు. రాజస్థాన్ బౌలర్లలో తీక్షణ, తుషార్ చెరో రెండు వికెట్లు తీసినప్పటికీ ఎక్కువ పరుగులు సమర్పించుకున్నారు. జోఫ్రా ఆర్చర్ 1/30తో బాగానే ఆడాడు. అనంతరం లక్ష్య ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. హెట్మయర్ 32 బంతుల్లో 52 పరుగులు చేయగా, కెప్టెన్ సంజు శాంసన్ 28 బంతుల్లో 41 పరుగులు చేశాడు. అయితే మిగతా ఆటగాళ్లంతా విఫలమవ్వడంతో రాజస్థాన్ చేతులెత్తేసింది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3/24తో ధాటిగా బౌలింగ్ చేస్తే, రషీద్ ఖాన్ 2/37, సాయికిశోర్ 2/20తో మిగతా బ్యాటర్లను తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు పంపారు. ఈ ఓటమిపై రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ స్పందిస్తూ, "మేం బౌలింగ్‌లో 15–20 పరుగులు ఎక్కువగా ఇచ్చేశాం. అదే మా ఓటమికి కారణం అయింది. మ్యాచ్‌ను మేము గెలిచేలా పోరాడుతున్నప్పుడే వికెట్లు కోల్పోయాం. నేను, హెట్మయర్ కలిసి బ్యాటింగ్ చేస్తున్నపుడు గేమ్ పూర్తిగా మా నియంత్రణలో ఉంది. కానీ నేను అవుట్ అయిన తర్వాతే మ్యాచు మలుపు తిరిగింది. పిచ్ కొంతమేరకు బౌలర్లకు అనుకూలంగా ఉంది. జోఫ్రా ఆర్చర్ వేసిన బంతులను చూస్తే అర్థమవుతుంది. గిల్ వికెట్ తీసిన విధానం నుంచి కూడా అదే స్పష్టమవుతుంది. అయితే చివరి ఓవర్లలో మేం అంచనాలకు తగిన బౌలింగ్ చేయలేకపోయాం. దీన్ని మనం విశ్లేషించి, తప్పుల్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది," అని అన్నారు. ఇకపై మ్యాచ్‌లలో ముందుగా బ్యాటింగ్ చేయాలా, లేక ఛేదన చేయాలా అనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు సంజు. "ఈ పిచ్ మంచి బ్యాటింగ్ ట్రాక్. ఇలా ఉన్నప్పటికీ మేము ఛేదనలో విజయాన్ని సాధించగల జట్టుగా మలుచుకోవాలని చూస్తున్నాం. ఇది ఓ ప్రాముఖ్యమైన ప్లాన్. ప్రస్తుత పరిస్థితులను గౌరవిస్తూ మేం పునరాలోచించాల్సిన సమయం వచ్చింది," అంటూ రాజస్థాన్ కెప్టెన్ తన మాటలను ముగించాడు.



## చరిత్ర సృష్టించిన సాయి సుదర్శన్



ఐపిఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్ చరిత్ర సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సుదర్శన్ 53 బంతుల్లో 82 పరుగులతో రాణించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు కేవలం ఐదు మ్యాచ్‌ల్లోనే తన మూడో అర్ధ సెంచరీని నమోదు చేశాడు. ఈ క్రమంలోనే ఏ ఇండియన్ క్రికెటర్ సాధించని రికార్డును ఇప్పుడు సుదర్శన్ తన పేరుపై లిఖించుకున్నాడు. బుధవారం రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సుదర్శన్ అర్ధ శతకం సాధించగా.. ఇది అతనికి వరుసగా ఐదవ యాభై స్కోరు. ఈ సీజన్‌లో ఇది వరుసగా మూడవ యాభై స్కోరు. గత సీజన్‌లో రెండుసార్లు యాభై స్కోరు చేశాడు. ఐపిఎల్ లో ఒకే స్టేడియంలో వరుసగా ఐదుసార్లు యాభైకి పైగా పరుగులు సాధించిన తొలి ఇండియన్ క్రికెటర్ గా రికార్డు నెలకొల్పాడు. మొత్తం మీద రెండో క్రికెటర్ గా సుదర్శన్ అరుదైన ఘనత సాధించాడు. అహ్మదాబాద్‌లోని ఈ వేదికపై అతను 84 (ఆర్‌సిబిపై), 103 (సిఎస్‌కెపై), 74 (పిబికెఎస్‌పై), 63 (ఎంఐపై), 82 (ఆర్‌ఆర్‌పై) స్కోర్లు చేశాడు. కాగా, సుదర్శన కు ముందు, బెంగళూరులో ఎబి డివిలియర్స్ మాత్రమే ఈ భారీ ఘనతను సాధించాడు. 2018 నుండి 2019 వరకు బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో డివిలియర్స్ వరుసగా ఐదుసార్లు యాభైకి పైగా స్కోర్లు చేశాడు. కాగా, మ్యాచ్ విషయానికి వస్తే.. రాజస్థాన్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. దీంతో గుజరాత్ 58 పరుగుల తేడాతో గెలుపొందింది.

## రియాన్ వికెట్.. అంపైర్‌తో వాగ్వాదం

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మరో ఆసక్తికర మ్యాచ్ బుధవారం జరిగింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేయగా.. రాజస్థాన్ 159 పరుగులకే ఆలౌట్ అయింది. అయితే ఈ మ్యాచ్‌లో చిన్న వివాదం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో రియాన్ పరాగ్ ఔటైన విధానంపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. జట్టుకు మంచి స్కోర్ అందించే క్రమంలో రియాన్ కుల్వత్ ఖేజ్రోలియా బౌలింగ్‌లో ఓ బంతి అతని బ్యాట్‌కి తగిలి కీపర్ చేతిలోకి వెళ్లిందని.. అంపైర్ దాన్ని ఔట్‌గా ప్రకటించాడు. అయితే బంతి నేలకి తగిలిందని రియాన్ క్షణం ఆలోచించకుండా రివ్యూ తీసుకున్నాడు. కానీ థర్డ్ అంపైర్‌కూడా దాన్ని ఔట్‌గా ప్రకటించడంతో.. పరాగ్ ఫీల్డ్‌లో ఉన్న అంపైర్‌తో వాదనకు దిగాడు. అంపైర్ వాదన వినకుండా మైదానం వదిలి వెళ్లిపోవాలని సూచించాడు. దీంతో కోపంగానే మైదానం వీడాడు రియాన్. ప్రస్తుతం ఈ విషయంపై సోషల్‌మీడియాలో చర్చ జరుగుతోంది. కొందరు అంపైర్ నిర్ణయాన్ని సమర్థించగా.. మరికొందరు మాత్రం రియాన్‌కు మద్దతు ఇస్తున్నారు.



## రాజస్థాన్ రాయల్స్ పై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం



ఐపిఎల్‌లో భాగంగా బుధవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో గుజరాత్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్‌కు ఇది నాలుగో విజయం కావడం విశేషం. 218 పరుగుల క్లిష్టమైన లక్షంతో బ్యా టింగ్‌కు దిగిన రాజస్థాన్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలిం ది. హెట్‌మెయిర్ (52), కెప్టెన్ శాంసన్ (41) మాత్రమే రాణించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (2) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చి న జోస్ బట్లర్‌తో కలిసి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. బట్లర్ ఐదు ఫోర్లతో 36 పరుగులు చేశాడు. ఇక షారుక్ ఖాన్ కూడా ధాటిగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న షారుక్ 20 బం తుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 పరుగులు చేశాడు. చివరల్లో రాహుల్ తెవాటియా 12 బంతుల్లో 24 (నాటౌట్), రషీద్ ఖాన్ 4 బంతుల్లో 12 పరుగులు చేయడంతో గుజరాత్ భారీ స్కోరును నమోదు చేసింది.

## రెండోరౌండ్‌కు సింధు, ప్రణయ్

ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. బుధవారం జరిగిన పోటీల్లో లక్ష్యసేన్‌తోపాటు కిదాంబి శ్రీకాంత్ తొలిరౌండ్‌లోనే ఓటమిపాలవ్వగా.. మహిళల సింగిల్స్‌లో పివి సింధు రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లింది. మూడుసెట్ల హోరాహోరీ పోరులో సింధు 18–21, 21–14, 21–19తో జె.డబ్ల్యు.గో(కజకిస్తాన్)పై చెమటోడ్చి నెగ్గింది. మరో పోటీలో మాల్విక బన్సోద్ 18–21, 19–21తో వై.జె.సిమ్(కొరియా) చేతిలో ఓటమిపాలైంది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ 17–21తో తొలిగేమ్‌ను చేజార్చుకున్నా.. ఆ తర్వాత రెండు గేమ్‌లను 23–21, 23–21తో చైనాకు చెందిన లూను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరాడు. ఇతర పోటీల్లో కిదాంబి శ్రీకాంత్ 14–21, 13–21తో గింటింగ్(ఇండోనేషియా), ప్రియాన్షు రాజ్‌వత్ 9–21, 13–21తో జడ్.జె.లీ(మలేషియా) చేతిలో వరుససెట్లలో ఓడాడు. మరో పోటీలో లక్ష్యసేన్ 19–21, 15–21తో చైనా షట్లర్ షీ చేతిలో ఓడి ఇంటిదారి పట్టాడు. ఇక పురుషుల డబుల్స్‌లో కెపి గరగ–ప్రీత్ జంట 14–21, 17–21తో చైనా షట్లర్ల చేతిలో, రథినసబపతి–అంసకరువన్ జంట 15–21, 14–21తో మలేషియా జంట చేతిలో పరాజయాన్ని చవిచూశారు.



## పెద్ది అసలు కథ వేరే ఉంది



ఒక చిన్న నిమిషం టీజర్ తోనే పెద్ది చేసిన పెద్ద రచ్చ మాములుగా లేదు. ఐపీఎల్ సీజన్ లో క్రికెట్ షాట్ కూడిన విజువల్ ని విడుదల చేయడం, మాస్ కి వెంటనే ఎక్కేలా రామ్ చరణ్ ని చూపించిన విధానం భారీ స్పందన తెచ్చుకున్నాయి. వ్యూస్ పరంగా రికార్డులను బద్దలు కొట్టడంతో పాటు రీల్స్ లోనూ వేగంగా యూత్ కి పాకేస్తోంది. అయితే అందరూ అనుకున్నట్టు ఇది క్రికెట్ ని ప్రధాన అంశంగా రూపుదిద్దుకుంటున్న కథ కాదట. గతంలో ప్రచారం జరిగినట్టు ఈ ఆటతో పాటు కుస్తీ చాలా కీలకంగా ఉంటుందని ఇన్ సైడ్ టాక్. ఈ ఎపిసోడ్స్ లో చరణ్ బాడీ లాంగ్వేజ్, ఫైట్స్ వేరే లెవెల్ లో ఉంటాయని ఇన్ సైడ్ టాక్.ఇప్పటిదాకా షూట్ చేసింది కొంచెం అటు ఇటుగా ముప్పై శాతం మాత్రమే. ఇంతోటి దానికే దర్శకుడు బుచ్చిబాబు ఇన్ని ఎలివేషన్లు ఇస్తే మొత్తం కంటెంట్ లో ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. లగాన్ తరహాలో క్రికెట్ ని ఎమోషన్, యాక్షన్ తో ముడిపెడుతూ తనదైన మార్కు హీరోయిజంతో చరణ్ పండించే సన్నివేశాలు చాలానే ఉన్నాయట. తనతో పాటు జగపతిబాబు, దివ్యేందులున్న సీన్లు కీలకంగా ఉండబోతున్నాయని అంటున్నారు. సెకండాఫ్ లో వచ్చే ట్విస్టులు, క్రికెట్ కుస్తీతో పాటు మరో సర్ప్రైజింగ్ ఎలిమెంట్ ఆడియన్స్ కి షాక్ ఇవ్వడం ఖాయమని వినికిడి. సో ఫ్యాన్స్ ఇప్పుడప్పుడే రిలాక్స్ అవ్వడానికి లేదు. ఇంకా ఏడాది సమయం ఉండగానే పెద్దికి ఈ స్థాయిలో హైప్ రావడం బిజినెస్ పరంగా ఉపయోగపడుతోంది. అగ్రిమెంట్లు ఇప్పుడప్పుడే క్లోజ్ చేసేందుకు మైత్రి,వృద్ధి నిర్మాతలు సుముఖంగా లేరట. ఇంకో నాలుగైదు నెలల తర్వాత అడ్వాన్సుల గురించి మాట్లాడుకుందామని బయ్యర్లకు చెప్పినట్టు తెలిసింది.

## ‘జాక్’ 200 శాతం అందరికీ నచ్చుతుంది




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో ‘జాక్ %-% కొంచెం క్రాక్’ అనే చిత్రాన్ని చేశారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మించింది. ఈ సినిమాలో సిద్దు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ గురువారం ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ “బేబీ చూసిన తరువాత జాక్ హీరోయిన్ వైష్ణవి అని ఫిక్స్ అయ్యాం. వైష్ణవి చాలా గొప్ప నటి. మరింత గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. బొమ్మరిల్లు భాస్కర్‌తో ఆరెంజ్ సినిమాను చేశాను. ఆయన 24 గంటలు సినిమా కోసమే ఆలోచిస్తుంటారు. టిల్లు, టిల్లు స్క్వేర్‌తో నాకు ఓ కామెడీ టైమింగ్ ఏర్పడింది. ఆ టైమింగ్‌ను జాక్‌లో మిస్ అవ్వకుండా చేశారు బొమ్మరిల్లు భాస్కర్. జాక్ చిత్రం రెండు వందల శాతం అందరికీ నచ్చుతుంది. ఎక్కడా ఎవ్వరినీ నిరాశపర్చదు”అని అన్నారు. బొమ్మరిల్లు భాస్కర్ మాట్లాడుతూ “వైష్ణవి అద్భుతమైన నటి. ఎలాంటి సీన్‌ను అయినా సులభంగా నటించేశారు. సిద్దులో తెలియని స్పార్క్‌ని ఎప్పుడో చూశాను. ఇప్పుడు అది వైల్డ్ ఫైర్‌లా ఉంటుంది. జాక్ అనేది మన అందరి కథ. ఒక రాయి, ఒక శిల్పానికి.. ఒక తాబేలు, కుందేలు.. ఓ ఎయిర్ బస్, ఎర్ర బస్సుకి మధ్య జరిగే కథ. మా సినిమాను అందరూ చూసి ఎంజాయ్ చేయండి” అని తెలిపారు.

## తారక్ రజని రెండుసార్లు తలపడతారా

ఈ ఏడాది అతి పెద్ద బాక్సాఫీస్ క్లాష్ గా చెప్పుబడుతున్న వార్ 2, కూలి ఒకే రోజు ఆగస్ట్ 14 వస్తున్న సంగతి తెలిసిందే. ఎవరూ వెనక్కు తగ్గే సూచనలు కనిపించడం లేదు. యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యాలన్స్ ఉన్న ప్యాచ్ వర్క్ ఫినిష్ చేసుకుంటూ జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మీద తీయాల్సిన చివరి పాట కోసం ప్లానింగ్ లో ఉంది. ఇంకోవైపు కూలికి ఎప్పుడో గుమ్మడికాయ కొట్టేసిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ త్వరలోనే డబ్బింగ్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నాడు. విఎఫెక్స్ డిమాండ్ చేసే సబ్జెక్టు కాకపోవడంతో పోస్ట్ ప్రొడక్షన్, ఎడిటింగ్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి బెస్ట్ అవుట్ ఫుట్ కోసం కష్టపడుతున్నాడు. ఇదిలా ఉండగా తారక్, రజని క్లాష్ వచ్చే ఏడాది కూడా ఉంటుందని కోలీవుడ్ వర్గాలు జోస్యం చెబుతున్నాయి. ఎలా అంటే ఎన్టీఆర్ నీల్ ఏప్రిల్ 9 రిలీజ్ అవుతుందనే వార్త ప్రచారంలో ఉండగా జైలర్ 2 ఒక వారం అటుఇటు లేదా అదే రోజు దీనికి కాంపిటీషన్ గా వస్తుందని అంటున్నారు. అసలింకా రెండు సినిమాల నుంచి అఫీషియల్ అప్డేట్ రాలేదు. రిలీజ్ డేట్ల ప్రస్తావనే లేదు. ఏప్రిల్ 22 నుంచి నీల్ సెట్లో తారక్ అడుగు పెట్టనుండగా జైలర్ 2 కోసం రజని వచ్చే వారం నుంచి మేకప్ వేసుకుంటారు. అంటే రెండూ సమాంతరంగా షూట్ లో ఉంటాయని అర్థమవుతోంది. సో విడుదల తేదీ గురించి ఇప్పుడే చర్చ అనవసరం. మరో విషయం ఇక్కడ గమనించాల్సి ఉంటుంది. జైలర్ 2 దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తర్వాత చేయబోయే సినిమా జూనియర్ ఎన్టీఆర్ తోనే. అలాంటప్పుడు వీలైనంత వరకు నీల్ మూవీకి పోటీగా వెళ్లాలని అనుకోడు. పైగా వార్ 2, కూలి యుద్ధం వల్ల ఎవరు లాభపడ్డారో ముందే తెలిసిపోతుంది.





# ఫ్యామిలీ హ్యాపీగా చూసే సినిమా

టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచిరాజు నటించిన యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’. యంగ్ టాలెంటెండ్ డైరెక్టర్స్ నితిన్, భరత్ దర్శకత్వం వహించారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మించిన ఈ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటించింది. ఈ సినిమా శుక్రవారం థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ “సినిమా ప్రారంభం నుంచి చివరి -వరకు మంచి ఎంటర్‌టైనర్ ఇది. ఫ్యామిలీ అంతా కూర్చుని సమ్మర్‌లో హ్యాపీగా చూసే సినిమా. ఆడియన్స్ థియేటర్స్‌కి వచ్చి హాయిగా ఎంజాయ్ చేయొచ్చు. దీన్ని ఒక చందమామ కథల చూడొచ్చు. అనగనగా ఒక ఊరు. అక్కడ ఓ అమ్మాయి. ఆ ఊరికి వెళ్ళిన ఒక సివిల్ ఇంజనీర్. ఆ ఊర్లో కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఆ రూల్స్ మధ్య హీరో ఎలా ఇరుక్కున్నాడు? అనేది చాలా ఆసక్తికరంగా చూపించడం జరిగింది. ఇందులో కృష్ణ అనే పాత్రలో కనిపిస్తాను. ఈ సినిమాలో నేను ఎంత చిరాకు పడతానో ఆడియన్స్ అంత ఎంటర్‌టైన్ అవుతారు. ఆ క్యారెక్టర్ పడే కష్టాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. డైరెక్టర్స్ నితిన్, భరత్ ఈ కథని చాలా బ్యూటిఫుల్‌గా డిజైన్ చేశారు. హీరోయిన్ దీపికా పిల్లి చాలా అద్భుతంగా నటించింది”అని అన్నారు.

## ‘పోలీస్ వారి హెచ్చరిక’ విలన్ల డ్యూయెట్‌లు!

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ ‘పోలీస్ వారి హెచ్చరిక’ చిత్రం నుంచి ఒక వినూత్నమైన ప్రేమగీతం ఆవిష్కరణ జరిగింది. ఈ సినిమాలో విలన్లు ప్రేమగీతాలు పాడుకునే విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ పాటను నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్థన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. “సాధారణంగా సినిమాల్లో హీరో-హీరోయిన్లు ప్రేమగీతాలు పాడుకుంటారు. కానీ ఈ సినిమాలో విలన్లు డ్యూయెట్‌లు పాడుకోవడం ఒక వెరైటీ కాన్సెప్ట్”అని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ త్వరలో సెన్సార్ పనులు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నిర్మాత బెల్లి జనార్థన్ మాట్లాడుతూ “ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం”అని పేర్కొన్నారు.





## అల్లు అర్జున్ సినిమాకు అభయంకర్ సంగీతం

అల్లు అర్జున్‌తో తమిళ దర్శకుడు అట్లీ కొత్త సినిమా చేయబోతున్నాడు. సైన్స్‌ఫిక్షన్ ఎంటర్‌టైనర్ కథతో ఇది తెరకెక్క నుంది. ఈమేరకు ఓ వీడియో కూడా మేకర్లు విడుదల చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ 20 ఏళ్ల యువకుడు సాయి అభయంకర్ వ్యవహరించబోతున్నారు. యూట్యూబ్ లో గతేడాది అతడు తయారుచేసిన ఆల్బమ్స్‌లో ‘కచ్చి సేరా’, ‘ఆశా కూడా’ పాటలు ఒక్కొక్కటి 200 మిలియన్ల వ్యూస్ సాధించాయి. వీటిని పాడి అందులో కనిపించిన యువకుడే ఈ సాయి అభయంకర్. గతంలో తెలుగు, తమిళ సినిమాల్లో పాటలు పాడిన సింగర్స్ టిప్పు-హరిణిల కుమారుడే సాయి. ఇతడు ప్రయివేటు ఆల్బమ్ సాంగ్స్‌తో గుర్తింపు తెచ్చుకుంటు న్నారు. అనిరుధ్ దగ్గర స్పెషల్ ప్రోగ్రామ్ కంపోజర్‌గా పనిచేశాడు. గతేడాది ‘బెంజ్’ అనే తమిళ సినిమాకు సంగీత దర్శకుడుగా వ్యవహరించారు. ప్రస్తుతం మరో ప్రాజెక్టుల్లో పనిచేస్తున్నాడు. అట్లీ ఇతనైతేనే బాగుం టుందనేది చెప్పగా అల్లు అర్జున్ కూడా అంగీకరించి నట్లుగా సమాచారం.